ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 10, ఫిబ్రవరి 2024 16 పేజీలు



# పారదర్శకంగా టీఎస్ బిపాస్ విధానం

**-జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: టీఎస్ బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా త్వరితగతిన ఆమోదించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్

16వ పేజీలో...



2 లో..

# అస్తవ్యస్త.. భూసేకరణ

## ప్రతిష్టాత్మక సీతారామా లిఫ్ట్‌కి న్యాయ సంకటం

- అశ్వారావుపేట పరిధిలో రూ.21కోట్ల బకాయిలు
- పరిహారం కోసం పరితపిస్తున్న పేదరైతులు
- చేష్టలుడిగి చూస్తున్న ప్రభుత్వం
- బోగందాని చెరువు అప్రోచ్‌లో 51 ఎకరాలు అప్పగించాలి
- చేసిన పనుల బిల్లుల కోసం కాంట్రాక్టర్ల అరణ్యరోదన

**సత్తుపల్లి/అశ్వారావుపేట, ప్రభాతవార్త :** సీతారామా లిఫ్ట్ కట్టి ఉభయ ఖమ్మం జిల్లాల్లోని 5లక్షల ఎకరాలకు పైగా పంట పొలాలకు జలనిధులను పారించేందుకు పెట్టుకున్న లక్ష్యాలు నీరుగారుతున్నాయి. పంప్‌హౌస్‌ల నిర్మాణాలు..,నాటి ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారిణి స్మితాసబర్వాల్ అత్యవసర పర్యవేక్షణలు, సైట్‌లో ఆవిడ మ్యాప్‌ల పరిశీలనలు, ఈ సందర్భంగా యంత్రాంగపు హడావిడుల వంటి సన్నివేశాలు..,అబ్బో ఆనాటి హంగులు అన్నీఇన్నీ కావు. ఇదంతా చూసినప్పుడు..,ఈ సీతారామా లిఫ్ట్ పథకమనేది.,“ మరో రుద్రంకోట ఇందిరాసాగరో-దుమ్ముగూడెం రాజీవ్ సాగరో ” కాదనే ధీమా ఆనాడు అందరిలో కలిగింది. కెసిఆర్ సర్కార్ గద్దెదిగి.,కాంగ్రెస్ వచ్చాక గడచిన రెండు నెల్లుగా దీని విషయంలోని పర్యవసానాలను పరిశీలిస్తే అసలిది ఇప్పట్లో పూర్తవుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి.

2వ పేజీలో...

# ఆశ్రమాలు.. అట్టర్ ఫ్లాప్



16 లో..

- ప్రతి సంవత్సరం వెనుకబడుతున్న విద్యాప్రమాణాలు
- ఉత్తీర్ణత శాతం తగ్గడంతో ఆందోళనలో తల్లిదండ్రులు
- అధికారుల పర్యవేక్షణలోపమే అందుకు కారణం
- ఈ యేడాదైన ఉత్తీర్ణత శాతం పెరుగునుందో వేచిచూడాలి..?

**ఇల్లెందు, ప్రభాతవార్త:** ఆశ్రమ పాఠశాలలు అట్టర్ ఫ్లాప్ అవుతున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుంది. ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సత్సంకల్పంతో ఆశ్రమ పాఠశాలలను మారుమూల ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. మౌలిక సదుపాయాలు రూపకల్పనతో అన్ని హంగులు కల్పించారు. అయినప్పటికీ ఏజెన్సీలో విద్య వెనకబడింది. ప్రతి సంవత్సరం విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..



3వ పేజీలో...

# బూర్గంపహాడ్ మండలంలో దారుణహత్య

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం పరిధిలోని మోతెపట్టినగర్‌లో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుకుంది.

# సకాలంలో రుణాలు చెల్లించండి

**పరపతిని పెంచుకోండి**

**మీడియా సమావేశంలో కూరాకుల**



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: బకాయిలు ఉన్నవారు సకాలంలో రుణ బకాయిలు చెల్లించి

# బస్సు పల్టీ

## నలుగురికి గాయాలు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామ పరిధిలో ఓ ప్రయివేటు బస్సు పల్టీ కొట్టిన సంఘటన శుక్రవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన



2వ పేజీలో...



# అస్తవ్యస్త భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాత్రం వెంటబడుతున్నారు. ఎట్టిపరిస్థితుల్లో పాలేరుకి గోదారి నీటిని పారించాలని అహర్నిశలూ సమీక్షలు పెడుతున్నారు. టన్నెల్‌తో నిమిత్తం లేకుండా కమలాపురం నుంచి ఏన్కూరు ఛానల్ వైపు వేగంగా అడుగులు పడేలా చూస్తే కొంతలో కొంతయినా మర్యాద దక్కుతుందనేది ఆయన భావన. ఈ మార్గంలో ఇంకా పెండిగ్‌లో ఉన్న భూసేకరణ తదితర అవసరాలకు అవసరమైన అదనపు నిధులను సమకూర్చేందుకు ఆయన సర్కార్ లెవెల్లో శ్రమిస్తున్నారు. సరే ఇదంతా ఒక కోణంకాగా..,తరచి చూస్తే భూసేకరణ అంశంలోనే ప్రభుత్వం తడబడుతూ..,తప్పటడుగులేస్తున్నదనే విమర్శలు ప్రజలనుంచే వినిపిస్తున్నాయి. వారంటున్నారని కాదు గానీ, పరిస్థితులు కూడా అదేవిధంగా ఉండటం ఇక్కడ చర్చనీయాంశం.

**అసంపూర్ణ భూసేకరణ :**

ఈ ప్రాజెక్ట్ అవసరాలకోసం ప్రభుత్వం భూసేకరణ చేసింది. ఐతే ఈ విషయంలో ఇరిగేషన్ వారికి ఆదిలోనే విఘ్నాలు ఎదురయ్యాయి. గ్రామాల్లో పేద రైతులనుంచి 2013 జాతీయ భూసేకరణ ప్రక్రియ ద్వారా ల్యాండ్ ఎక్వయిర్ చేశారు. కానీ అనేకమందికి పరిహారం చెల్లించలేదు. దీంతో కాలువల తవ్వకాలను బాధితులు అడ్డుకోవడం, న్యాయస్థానాల్లో కేసులు వేయడం వంటి పర్యవసానాలతో, చాలా చోట్ల పనులు నిలిచిపోయాయి. ఇందుకు కొన్ని ఉదాహరణలను చర్చిద్దాం.

**తిరుమలకుంట గిరిజనుల బాధలు వర్ణనాతీతం :**

తిరుమలకుంట గ్రామంలోని సర్వే నెంబర్: 512/2 లో తెల్లం.లక్ష్మయ్య అనే గిరిజనుడినుంచి 1.10 ఎకరాలను ఆర్‌సి నెంబర్:ఎ/5/423/2019 తేది: 17.08.2019 ద్వారా ఎక్వయిర్ చేసి ,ఈ విస్తీర్ణాన్ని రెవెన్యూ రికార్డులనుంచి తొలగించారు కూడా. కానీ ఈరోజు దాకా ఆ పేదకుటుంబానికి నష్టపరిహారం చెల్లించలేదు. రిట్‌పిటిషన్ నెంబర్లు : 12750/2021-26746/2022 ల ద్వారా తెలంగాణా హైకోర్టులో లక్ష్మయ్య తన ఆవేదన విన్నవించుకోగా..,ఎస్‌డిసి (ఎల్‌ఎ) పాల్వంచ వారు న్యాయస్థానానికి సమాధానం చెప్పారు. పే అండ్ అక్కౌంట్స్ టోకెన్ నెంబర్: 2250453990 తేది: 21.03.2022 ద్వారా మొత్తం ఇంకా తిరుమలకుంట పరిసరాల్లోని భూసేకరణకోసం రూ.95లక్షల55వేల420 ల బకాయిల చెల్లింపుల కోసం నగదు సిద్ధంగా ఉన్నదని, లక్ష్మయ్య పేమెంట్ కూడా ఇందులోనే కలిసి ఉన్నందున అతి త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని నేరుగా కోర్టుకే చెప్పారు. ఆ తరువాత బాధితుడు కొత్తగూడెం కలెక్టర్ వారిని కూడా కలిసి లిఖితపూర్వక ఆర్జీపెట్టుకున్నారు కూడా. కానీ ఈరోజుకీ పరిష్కారం కాలేదు. అలానే ఇదే గ్రామంలో చీదర కొర్రాజులకు కూడా పేమెంట్ నిలిపివేశారు. ఆసుపాక-రెడ్డిగూడెం గ్రామాల మధ్యన ఈవిధంగా గరిష్టంగా ఇంకా 51 ఎకరాలకు పైగా భూసేకరణ పేమెంట్లు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తున్నది. దీనికి ఇవ్వాల్సివ పేమెంట్లు అక్షరాలా రూ.21 కోట్లు. ఓ కాంట్రాక్టర్ ఈమధ్యన ప్రభాతవార్తతో మాట్లాడుతూ..,“ తమ బాధలు కూడా పత్రికలవారు వినాలని, అల్లిపెంట-వినాయకపురం గ్రామాల మధ్యలో తమకు ఇప్పటికీ 50 ఎకరాలకు పైగా భూవిస్తీర్ణాన్ని ప్రభుత్వం అప్పగించాల్సి ఉండగా, కనీసం పట్టించుకోవడంలేదని” ఆవేదన వ్యక్తం చేశారు. చేసినవాటికి బిల్లుల చెల్లింపు కూడా లేదని, దీంతో ఆర్థికంగా అవస్థలు పడుతున్నామని ఆ బడా కాంట్రాక్టర్ వాపోయారు. ఇదే విధంగా సత్తుపల్లి ట్రంక్‌లో చాలా భాగం భూసేకరణ అస్తవ్యస్తంగా తయారయింది. దీనికి సంబంధించిన అవార్డు ఆర్డర్లు ప్రభాతవార్త వద్ద ఉన్నాయి. రైతువారీగా వారి అవస్థలను వెల్లడించడం జరుగుతుంది.

**హైకోర్టులో యాతాలకుంట బాధితులు :**

సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో 30.15 ఎకరాలకు ఇంతకుమునుపే రాష్ట్ర హైకోర్టు రిలీఫ్ ఇచ్చింది. మొత్తం 20 మంది బాధితులు రిట్‌పిటిషన్ నెంబర్: 22670/21 ద్వారా తమ బాధలను నివేదించారు. ఆరుగురు ప్రభుత్వ అధికారులను ప్రతివాదులుగా చేర్చి పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు పిటిషనర్ల ఆవేదనతో ఏకీభవించింది. తమ భూములను సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ అవసరాలకోసం సేకరించే దశలో తమకు ఉన్న అనేక అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలని, సంబంధిత ప్రభుత్వ అధికారులకు 16.08.2021 తేదీన నివేదిక ఇచ్చినా పట్టించుకోలేదని వారా రిట్‌లో పేర్కొనగా, ఈ అభ్యంతరాలను విధిగా పరిగణలోకి తీసుకుని వారికి న్యాయం చేయాలని గౌరవ హైకోర్టు వారు ఆదేశిస్తూ, యదాతథస్థితిని కొనసాగిస్తూ ఉత్తర్వులిచ్చారు. దీనిపై ఇరిగేషన్ కౌంటర్లు వేశారు గానీ, స్టేటస్‌కో మాత్రం వెకెట్ కాలేదు. 31.09.2022 లిస్టింగ్‌తేదీ ఇచ్చారు. కానీ ఆ రిట్ నేటికీ పెండింగ్ అనే వస్తున్నది. ఐతే ఆ మధ్యన ఈ ప్రాంతంలో కొందరి సమస్యను తీర్చినట్లు తెలుస్తున్నది. ఇలా ఒకటికాదు..,దుమ్ముగూడెం నుంచి సత్తుపల్లి దాకా అన్నీ సమస్యలే. చెప్పుకుంటూ పోతే..,గ్రంధాలు గ్రంధాలవుతాయి. అందుకే కొన్ని మచ్చుకి మాత్రమే ఉదహరించడం జరిగింది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే..,వీరందరికీ భూసేకరణ పేమెంట్లు చెల్లిస్తేనే తప్ప బండి కదలదు..,కాదు..కాదు, కదలనివ్వరు. డబ్బుల్లేవని కొందరు ఇంజనీర్లే పెదవి విరుస్తున్నారు. మరి ఫండ్ ఎప్పుడు రావచ్చని అడిగితే..,“ఏమోనండీ ఏం చెప్పేలా లేదు ” అంటూ శాఖాపరప్రముఖులు చాలామంది నొసలు చిట్లిస్తున్నారు. అంటే ఇక రావా ఏంటి ? రాకపోతే ప్రతిష్టమాటేమిటో మరి. ఐతే ఇబ్బందేమీ ఉండదని, ఏన్కూరు ఛానల్ మార్గంలో విఘ్నాలేవీ లేవని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ విషయంలో చాలా శ్రద్ధ పెడుతున్నారని కొందరు సీనియర్ ఇంజనీర్లు చెబుతున్నారు. రూ.70కోట్లు విడుదల చేస్తే 150 ఎకరాల భూసేకరణ పూర్తయిపోతుందని, స్వయంగా మొన్నామధ్యన ఆయన ఆర్థికమంత్రి మల్లు.భట్టివిక్రమార్కతో కూడా మాట్లాడి నిధుల విడుదలకు మార్గం సుగమం చేశారని వారు చెబుతున్నారు. చూద్దాం ఈ ల్యాండ్‌ఎక్విజేషన్ ని ఇరిగేషన్ ఎంత సమర్థవంతంగా పూర్తిచేస్తుందో.

# బస్సుపల్టీ

(మొదటి పేజీ తరువాయి..)

వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి ఒరిస్సా వెళ్తుతున్న ఓ ప్రయివేటు బస్సు పల్టీ కొట్టింది. ఈ ఘటన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణీకులు ఉన్నట్లు తెలిపారు. వారిలో నలుగురికి గాయాలు అయ్యాయి. వారిలో ఆకాశ్ అన్నావ్ అనే 22 ఏండ్ల వ్యక్తికి కుడికాలు పాదం తెగింది. బస్సుపై భారీగా ఫ్రూట్ లోడ్ వేయడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. పొన్నెకల్లు నుంచి మద్దులపల్లి వరకు సింగిల్ రోడ్డు కావడంతో బస్సు ఓవర్ టేక్‌చేయడం వల్ల ఓవర్‌లోడు ఉండడంతో ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. పొన్నెకల్లు నుంచి మద్దులపల్లి వరకు డబుల్ రోడ్డు పూర్తి కాగానే డివైడర్ లేకపోవడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, డివైడర్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పారదర్శకంగా టీఎస్ బిపాస్ విధానం

(మొదటి పేజీ తరువాయి..)



వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశాన్ని నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఒకటి, మధిర మున్సిపాలిటీ పరిధిలో ఒకటి, సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో 3, సుడా పరిధిలో (13), ఫైనల్ లే అవుట్‌ల ఆమోదం కొరకై 3, మొత్తం 21 దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. లే అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజులలోపు అనుమతులను జారీ చేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లే అవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ శ్యామ్ ప్రసాద్, ఖమ్మం ఆర్డిఒ జి.గణేష్, జెడ్పి సీఈఒ అప్పారావు, డిపిఒ హరికిషన్, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిటిసిపిఒ ప్రసాద్, టిపిఒ వికాస్, మధిర, కొనిజర్ల తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్, ఇరిగేషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రుణాలు చెల్లించండి

(మొదటి పేజీ తరువాయి..)

బ్యాంకులో తమ పరపతిని పంచుకోవాలని డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణరావు ఖాతాదారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన డిసిసిబిలో ఏర్పాటు చేసిన ఖాతాదారుల సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. కేంద్ర సహకార బ్యాంకు నుండి రుణములు పొందిన రైతులు, ఇతర వ్యాపార, వర్గాల వారు గడువు తేదీ లోపు చెల్లించవలసినదిగా తెలియజేశారు. రుణాలు పొందిన రైతులు గడువు తేదీలోపు చెల్లించి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మూడు శాతం వడ్డీ రాయితీని పొందవలసిందిగా సూచించారు. రబీ సీజన్ ఇప్పటివరకు గల టార్గెట్ 520 కోట్లకు గాను కేవలం 118.01 కోట్లు మాత్రమే రెన్యువల్ చేయగలిగామని, మిగిలిన 401.99 కోట్లు రైతాంగం సకాలంలో రెన్యువల్ చేసుకొని వడ్డీ రాయితీ పొందవలసినదిగా ఆయన కోరారు. అదేవిధంగా బ్యాంకు నుండి మార్ట్ గేజ్, లాంగ్ టర్మ్, ఎంపీఈజిపి విద్య రుణాలు పొందిన ఖాతాదారులు సకాలంలో అప్పులు చెల్లించవలసినదిగా కూరాకుల కోరారు. బ్యాంక్ సీఈఓఅబీద్ ఉర్ రహమాన్ మాట్లాడుతూ.. బ్యాంకు కొత్త రుణ పథకాలైన ఓవర్ డ్రాఫ్ట్ వ్యాపారస్తులకు, ఇంటి రుణాలు కో-లెండింగ్ వంటి పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, వాటిని ఉపయోగించవలసిందిగా జిల్లా ప్రజానీకానికి తెలియజేశారు. రుణాలు పొందిన వారు సకాలంలో తిరిగి చెల్లించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ రామ బ్రహ్మం, జనరల్ మేనేజర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# 16న విద్యాసంస్థల బంద్

-వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు, గ్రామీణ బందుకు సంపూర్ణ మద్దతు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్‌కు మద్దతుగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న విద్యాసంస్థల బందుకు పిలుపునిస్తున్నట్లు పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శులు ఇటుకల రామకృష్ణ, ప్రవీణ్, మస్తాన్, వెంకటేష్‌లు తెలిపారు. స్థానిక ఖమ్మం నగరంలోని రామ




నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విద్యార్థి సంఘాల సమావేశంలో వారు ప్రకటించారు. విద్యాసంస్థల బందులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, బందుకు మేధావులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్థల యాజమాన్యాలు మద్దతు పలకాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్య క్షులు లక్ష్మణ్, జిల్లా నాయకులు రామ కృష్ణ, కరుణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో గోశాలకు దాణా వితరణ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

శ్రీ స్తంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెంలోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికి పుష్య మాసం బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర



పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.57వేలు విలువ గల గో దాణాను, ఆశ్వి యుఎస్ఏ వారి జన్మదినం సందర్భంగా రూ.8వేలు విలువైన పరిగడ్డిని శ్రీ స్తంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సభ్యులు సూరినేని మల్లేశం, పెనుగొండ సాయికుమార్, జల్లేపల్లి శ్రీరాంరావు, పి.ఉమాశంకర్, బి.రమణారెడ్డి, జి.సూర్యనారాయణ, మోతుకూరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీవీకి భారతరత్న ఇవ్వడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ హర్షం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

దేశ ఆర్థిక రంగ పితామహుడు, తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర సన్మానం భారతరత్నను ప్రకటించడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. పీవీ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధానికి భారతరత్న ఇవ్వాలని అనేక మార్లు బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన విషయం గుర్తు చేశారు. దేశ రాజకీయాల్లో ఉన్న వ్యక్తులకు పీవీ స్ఫూర్తిదాయకమని, వారికి భారతరత్న ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి పువ్వాడ ధన్యవాదాలు తెలియజేశారు.

# బూర్గంపహాడ్ మండలంలో దారుణహత్య





బూర్గంపహాడ్, ప్రభాతవార్త : పాత కక్ష్యల నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన మండలం పరిధిలోని మోతెపట్టినగర్‌లో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. సారపాక గ్రామానికి చెందిన గజ్జల ప్రవీణ్‌కుమార్ అలియాస్ చిన గణ(23)కు అదే గ్రామానికి చెందిన గుమ్మడి సతీష్, అఖిల్, జేమ్స్, మౌలు లక్కీలకు గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. పాతకక్షల నేపథ్యంలో ఎలాగైనా ప్రవీణ్‌కుమార్ అడ్డు తొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం ఉదయం పథకం ప్రకారం ఆ నలుగురు వ్యక్తులు కలిసి మోతె పట్టీనగర్ గ్రామంలో కావు కాసి ప్రధాన సెంటర్‌లో కర్రలతో తలపై విచక్షణారహితంగా దాడి చేయగా ప్రవీణ్‌కుమార్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన సమచారం అందుకున్న ఎస్సై రాజ్‌కుమార్‌తో పాటు భద్రాచలం సీఐ నాగరాజురెడ్డిలు అక్కడకు చేరుకుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంఘతన తరవాత నిందితులు అక్కడ నుంచి పరారైనట్లు ఎస్సై తెలిపారు. మృతుడు ప్రవీణ్‌కుమార్ భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పలు పోలీసు స్టేషన్‌లో దొంగతనం, కొట్లాట కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. మృతుడు తల్లి గజ్జల అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## నారాయణపురంలో రూ. 7 లక్షలు చోరీ..?

### - ఎస్సైహెచ్చరించడంతో ఫిర్యాదు చేయని బాధితుడు

తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంలో పెంద్రా రాంబాబు అలియాస్ పెరుగు ఇంట్లో రూ. 7 లక్షలు చోరీకి గురైనట్లు విస్తృతంగా ప్రచారం జరగటంతో ఎస్సై బి. కొండల్‌రావు ఆయన ఇంటికి వెళ్ళి హెచ్చరించడంతో ఫిర్యాదు ఉప సంహరించుకున్నట్లు తెలిసింది. వ్యాపారం చేసే రాంబాబు తన ఇంట్లోనే జాడిలో సుమారు రూ. 7 లక్షల వరకు నగదు నిల్వచేసి వ్యాపారానికి వెళ్ళినట్లు తెలిసింది. నారాయణపురంలో రాంబాబు ఇంట్లో చోరీ జరిగినట్లు విషయం తెలుసుకున్న ఎస్సై అక్కడికి వెళ్ళి పరిసరాలను పరిశీలించగా తనకు ఇంటి దొంగలపై అనుమానం ఉందని, హెచ్చరికలు జారీచేయడంతో ఫిర్యాదు ఇచ్చేందుకు ఇంటి యజమాని నిరాకరించినట్లు తెలిసింది. చోరీకి కుటుంబ సభ్యులే పాల్పడి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో కేసు పురోగతిపై పోలీసులు ఎలా వ్యవహరిస్తారో వేచా చూడాల్సి ఉంది.

## పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ



పినపాక, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. బోటిగూడెం, ఎల్చిరెడ్డిపల్లి. ఇ.బయ్యారం, సీతంపేట, పినపాక గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం చేపట్టాలని గృహజ్యోతి, పథకంలో భాగంగా రూ.500 ఉచిత గ్యాస్ పథకాన్ని పొందడానికి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వినియోగదారుల వివరాలు సేకరించాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జైపాల్ రెడ్డి, జ్యోతి, అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.25 లక్షల విలువ చేసే 100 కేజీల గంజాయి పట్టివేత

### - వివరాలు వెల్లడించిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్



కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త: కొత్తగూడెం పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్‌లో వాహనాలు తనిఖీలు చేస్తుండగా కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు టీఎస్ 09ఈహెచ్ 0459 అను నంబర్ గల కారులో తరలిస్తున్న ఒక క్వింటాల్ గంజాయి (49) ప్యాకెట్లను పట్టుకోవడం జరిగింది. కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్ ఆదేశాల మేరకు బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై విజయ ఆధ్వర్యంలోని వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సూపర్‌బజార్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా వెళ్తున్న కారుని ఎస్సై విజయ ఆపి తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న కారులోని ముగ్గురు వ్యక్తులను ప్రశ్నించగా సంబంధం లేని సమాధానాలు చెప్పుండటంతో అనుమానం వచ్చిన పోలీసులు కారును తనిఖీలు చేయగా ఒక క్వింటాల్ బరువు ఉన్న 49 నిషేదిత గంజాయి ప్యాకెట్లను గుర్తించడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న కర్ణాటకు చెందిన పవన్ చౌహాన్, నెహ్రూ రాథోడ్‌లు హైదరాబాద్ నారాయణఖేడ్‌కు చెందిన శ్రీకాంత్ మెగావత్‌లను అదుపులోకి తీసుకొని కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కారులో ఉన్న గంజాయి విలువ రూ.25 లక్షలు ఉంటుంది. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్సై



వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త: వైరా మధిర రోడ్డులో పోలీస్శాఖ అధికారులు ఆదేశాల మేరకు వైరా ఎస్సై మేడా ప్రసాద్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెండింగ్ చలానాలు వెంటనే కట్టుకోవాలని, పోలీస్‌శాఖ వారు రాయితీ కల్పించారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆటో డ్రైవర్లు ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలపడం వలన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. నేరాల నియంత్రణకు పోలీసులకు సహకరించాలని ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలనానరు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పీవీ చిత్రపటానికి క్షీరాభిషేకం

తరిగొప్పుల, ఫిబ్రవరి09 ప్రభాతవార్త : ఆర్థిక సంస్కరణలకు పునాదివేసి దేశాన్ని సుస్థిరం చేసిన మహనీయుడు స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామబ్రహ్మచారి అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం పీవీ నరసింహారావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం రామబ్రహ్మచారి మాట్లాడుతూ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన దేశ సేవలను గుర్తించి వారికి భారతరత్న పురస్కారంతో గౌరవించిన ప్రధాని నరేంద్రమోడీకి యావత్ తెలంగాణ ప్రజల తరుపున ధన్య వాదాలు తెలియచేశారు. బండ ప్రసాద్, ఎడెల్లి రామ్ నర్సింహ హారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కొన్నెరాజు, బెల్లం రమేష్ పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్...యువకుడికి గాయాలు

కొణిజర్ల, ఫిబ్రవరి09,ప్రభాతవార్త: మండల పరిధిలో పల్లిపాడు వైష్ణవి మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఓ





ట్యాంకర్ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ఉన్న యువకుడికి గాయాలైన ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీస్ వారు తెలిపిన వివరాలు ప్రకారం తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన మేడి రామారావు అనే వ్యక్తి తన బైక్‌పై ఖమ్మం నుండి తన స్వగృహానికి తల్లాడ వైపుకు వెళుతున్న క్రమంలో పల్లిపాడు గ్రామ పరిధిలో ఉన్న వైష్ణవి మిల్క్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ సమీపంలోకి రాగానే ఎదురుగా వైరా వైపు నుండి ఖమ్మంకు అతివేగంగా వస్తున్న ఓ గుర్తుతెలియని ఆయిల్ ట్యాంకర్ బైక్‌ను ఢీకొనడంతో ఒక్కసారిగా బైక్‌పై ఉన్న యువకుడు ఎగిరి రోడ్డు ప్రక్కన పడడంతో గాయాలై కాలు విరిగింది. వెంటనే అటుగా వెళుతున్న ప్రయాణీకులు, స్థానికులు స్థానిక కొణిజర్ల పోలీస్ వారికి సమాచారం అందించి క్షతగాత్రుడిని 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఘటన ప్రదేశంలో సిసి కెమెరాలు పరిశీలించి ప్రమాదానికి కారణమైన ఆయిల్ ట్యాంకర్‌ను గుర్తిస్తామని స్థానిక కొణిజర్ల మండల ఎస్సై శంకర్‌రావు తెలిపారు.

## రాష్ట్ర సమాచార పౌరసంబంధాల కమీషనర్‌ను కలిసిన దోసపాటి



అశ్వాపురం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల ప్రత్యేక కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం హన్మంతరావు,ను శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విజిలెన్స్ దాడుల్లో రేషన్ బియ్యం పట్టివేత

కారేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని బిఖ్యాతండా గ్రామంలో గురువారం రాత్రి టాస్క్‌ఫోర్స్ జరిపిన దాడుల్లో ముగ్గురు వ్యక్తులు వద్ద 21క్వింటాల 50కేజీలు బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి బియ్యం మాఫియా ముఠాకు చెందిన ఒక డాన్ ఇచ్చిన సమాచారం మేరకు బియ్యం పట్టుకున్నట్లు తెలుస్తుంది. బికె తండాకు చెందిన మాలోత్ విజయ, వాంకుడోత్ రాములు, వాంకుడోత్ బన్సీ ఇలా ఇళ్ళలో సోదాలు చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని శుక్రవారం కనుగొన్నారు. ఈ సందర్భంగా పట్టుకున్న బియ్యాన్ని కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి శుక్రవారం ఉదయం కారేపల్లి రేషన్ షాప్ డీలర్‌కు బియ్యాన్ని స్వాధీనం చేశారు. దీనికి సంబందించి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపింది.




# 16న జరిగే భారత్‌బంద్‌కు సీపీయం సంపూర్ణ మద్దతు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

కేంద్రంలోన బిజెపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే భారత్‌బంద్‌కు సీపీయం సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ బంద్‌లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ, పట్టణ శాఖ కార్యదర్శుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని అన్నారు. మత ప్రాతిపదికన ప్రజలను విభజించి భారత లౌకిక స్ఫూర్తిని దెబ్బతీస్తుందని అన్నారు. కార్పొరేట్ శక్తులకు




కొమ్ముగాస్తూ వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజాప్రయోజనాలను తుంగలో తొక్కారని విమర్శించారు. కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రంలోని బీజేపీ వైఫల్యం చెందిందని అన్నారు. పేదరికం, నిరుద్యోగం, ధరలు రోజురోజుకు పెరిగి ప్రజలపై భారాలు మోపబడుతున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్‌కు సీపీయం సంపూర్ణ మద్దతు తెలిపిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రజా ఉద్యమంలో ప్రజలందరూ భాగస్వా మ్యం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, బై.వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, జీవనజ్యోతి, కోరాడ శ్రీనివాస్, శాఖ కార్యదర్శులు టీ.కుమారి, సక్కుభాయి, పుణ్యవతి, నాగలక్ష్మి, శ్రీను, కృష్ణ, ఆది కృష్ణార్జునరావు ,తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*



ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైఆర్‌జే కేర్ లింక్ వర్కర్స్ స్కీం లింగ్ వర్కర్ బీ.జరీన ప్రజలకు అవగాహన కల్పించారు. ఇరవెండి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎయిడ్స్, టీవీ క్షయ వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించి అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని, కలుషిత సూదులు, సిరంజీలు వాడటం వలన కలుషిత రక్తమార్పిడి వలను సురక్షిత లైంగిక సంబంధాల వలన గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాపిస్తుందని వివరించారు. హెచ్‌ఐవీ సోకిన వారు విధిగా ఎఆర్టీ మందులు వాడాలని, క్రోమ్ తప్పకుండా సీడీఫోర్ వైరల్ డోల్ పరీక్షలను జిల్లా ప్రధాన ఆసుపత్రిలో చేయించుకోవాలని వివరించారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలని వలన మరొకరి ప్రాణాలు కాపాడవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరి దివ్య, జిల్లా కో.ఆర్డినేటర్ అనిల్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, చక్రవర్తి, దామోదర్‌రెడ్డి, స్కూల్ ఏఎన్ఎం, ఆశలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## చేయూత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన కొండా సురేంద్ర అనే యువకుడి శరీరంలో పలు అవయవాలు దెబ్బతిని ఖమ్మంలోని ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాదె నర్సిరెడ్డి, యర్రావుల శివ, సెనగ మల్లేశ్వరరావు, కైపు రామచంద్రారెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ట్రస్ట్ తరుపున రూ.10వేల ఆర్థిక సహాయం అందించగా అదేవిధంగా మరొక సభ్యుడు శివ రూ.1000లను మొత్తం రూ.11వేలను వారి నివాసం వద్దకు వెళ్ళి అందించారు. ఈ సందర్భంగా చేయూత ట్రస్ట్ వారికి సురేంద్ర కుటుంబసభ్యులు, గ్రామప్రజలు అభినందనలు తెలిపారు.

## శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలంలోని శ్రీవెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం నందు శుక్రవారం అమావాస్య సందర్భంగా శ్రీమా ఐశ్వర్యాంబిక అమ్మవారికి శ్రీసూక్తసహిత పంచాంమృత కుంభాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో గావ్ ఛలో అభియాన్, పల్లె నిద్ర కార్యక్రమం 169,150,156 పోలింగ్ బూత్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి బానోత్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. కేంద్ర ప్రభుత్వ అంత్యోదయ పథకం ద్వారా చిట్ట చివరి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపట్టడం జరిగింది. ప్రతి ఒక్కరూ కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మరావు, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, అల్లాడి వెంకటసుబ్బయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా నాయకుడు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్, ఇజ్జాడ గిరీష్, అన్నం సాయిలక్ష్మణ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సమీరా, పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానకు కందిమళ్ళ 50వేల రూపాయలు వితరణ

*అశ్వాపురం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త.*

అమెరికాలో వివిధ హోదాలలో స్థిరపడిన మొండికుంట వాసులు ప్రవాస భారతీయులు కందిమళ్ళ సత్యనారాయణరెడ్డి జాలె సుధాకర్‌రెడ్డి శుక్రవారం స్వగ్రామం వచ్చిన సందర్భంగా గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించారు.పల్లె దవాఖానాలోని సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.దవాఖానాలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని 50వేల రూపాయల చెక్కును సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి ఎడ్ల ప్రతాపరెడ్డి కాసరబాద శ్రీను ఏఎన్ఎంలు లలితకుమారి నాగమణి దేవి పాల్గొన్నారు.



## ట్రైకార్ రుణాల సబ్సీడీలు త్వరిత గతిన అందేలా చొరవ చూపాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులకు ట్రైకార్ ద్వారా సబ్సీడీపై రుణాలు అందించి, వారి జీవనోపాధి కల్పించడానికి ట్రైకార్‌కు సంబంధించిన యూనిట్లు త్వరిత గతిన గ్రౌండ్ చేసిన వారికి త్వరలో సబ్సీడీ రుణాలు అందే విధంగా సంబంధిత ఎంపీడీవోలు, బ్యాంకర్స్, చొరవ చూపాలని ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎంపీవోలు, బ్యాంకర్లుతో ట్రైకార్ యూనిట్లు గ్రౌండింగ్‌పై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ట్రైకార్ ద్వారా గిరిజన యువతీ, యువకులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి, వివిధ రకాల రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారని, వాటిని గ్రౌండింగ్ చేయడంలో సంబంధిత ఎంపీడీవోలు, బ్యాంకర్స్, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన హెచ్చరించారు. అర్హులైన ప్రతి యూనింట్‌దారులకు ట్రైకార్‌కు సంబంధించిన యూనిట్లు త్వరగా గ్రౌండ్ చేయాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన సంబంధింత లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉన్నందున యూనిట్లు ఒక వారం లోపల గ్రౌండ్ చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా తన కార్యాలయానికి పంపించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఎస్‌వో కార్యాలయ సిబ్బంది రాజేష్, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన సుభాష్‌నగర్ సమన్వయ కమిటీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీ 2019 నుండి 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరద ముంపుకు గురవ్వడంతో కాలనీ వాసుల ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం మిగులు కరకట్టను మంజూరు చేయగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సదరు కరకట్ట పనులు త్వరితగతిన సాగించాలని ఆదేశాలు జారీ చేయడంతో సుభాష్‌నగర్ సమన్వయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో కమిటీ సభ్యులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, వెంకటరావు, గోపి, నరేష్, మోహిద్దీ, కాసీం బీం, జోల్హి వెంకమ్మ ఉన్నారు.

## ఘనంగా పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:

పిఆర్‌టియు వైరా మండల కార్యాలయంలో జెండాను పిఆర్‌టియుఇ రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షురాలు రిటైర్డ్ ఉపాధ్యాయురాలు నంబూరి కనకదుర్గ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ నేను 1989 నుండి పిఆర్‌టియు సంఘంలో ఉన్నానని 52 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలను, మెరుగైన సౌకర్యాలను కల్పించి రాష్ట్రంలోనే అగ్రగామీ ఉన్న గొప్ప చరిత్ర కలిగిన సంఘం పిఆర్‌టియు అని తెలిపారు. ఈ సందర్భంగా గరికపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సత్యనారాయణ మాట్లాడుతూ పిఆర్‌టియు సంఘం తల్లి లాంటిదని, సంఘ నీడలోనే కలిసికట్టుగా సాధించుకోగలమని పేర్కొన్నారు. పిఆర్‌టియు వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ రోజు అనుభవిస్తున్న సౌకర్యాలు రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ బలోపేతంలో 5 దశాబ్దాలుగా పిఆర్‌టియు కృషి మరువలేనిదని, సంఘ నీడలో ఎన్నో సాధించుకున్నామని పేర్కొన్నారు. సంఘ స్థాపన నుండి నేటి వరకు రాజకీయ పార్టీలకు అనుబంధంగా లేకుండా ప్రభుత్వంతో సంధానంగా ఉంటూ కేవలం ఉపాధ్యాయ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ రాష్ట్రంలోని అగ్రగామి సంఘంగా పిఆర్‌టియు వెలుగొందుతుందని, ఇంతటి ఘనమైన చరిత్ర కలిగిన సంఘాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లి సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మరెంతో మేలు జరిగేలా ఈనాటి నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు నంబూరి కనకదురనగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సత్యనారాయణ, మండల అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు దయాకర్‌రావు, రామచంద్రయ్య, చిలుకూరు ఐజాక్, మహిళా అధ్యక్షురాలు నాగబత్తిని స్వప్న, గృహలక్ష్మి, జ్యోతి, విజయకుమారి, రూపా, కనకమ్మ, సౌజన్యం, స్వర్ణలత, పిఆర్‌టియు బాధ్యులు మోహన్‌రావు, బిక్షారావు, చంద్రశేఖర్‌రెడ్డి, సీతారామారావు, జె.సత్యనారాయణ, నాగమల్లేశ్వరచారి, యల్లయ్య, ఎం.దయాకర్, రవికుమార్, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన వీరభద్రరావుకు సన్మానం



వైరా, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్‌లో వైరా మండల మొదటి నోడల్ ఆఫీసర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన పమిడిమర్రి వీరభద్రరావు ఎఫ్ఎల్ఎన్ వైరా మండల బృందంలోని రిసోర్స్ పర్సన్ అయిన పెనుగొండ ఉపేంద్రరావు, జి.రామకృష్ణ, ఎం.చంద్రశేఖర్, ఇతర ఉపాధ్యాయ బృందం కలిసి శుక్రవారం వైరాలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఘనంగా సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవరావు, వివిధ సంఘాల బాధ్యులు పాల్గొని వీరభద్రం యొక్క సేవలను గుర్తుచేసుకొని అనంతరం అన్ని సంఘాలు ఆధ్వర్యంలో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.నర్సింహారావు, బి.శ్రీనివాసరెడ్డి, కె.ప్రకాశం, సుధాకర్, దయాకర్, పవన్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షత లేని సమాజం కోసం కృషి చేయాలి

మల్హార్‌రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించాలరు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి మలహర్ రావు మాట్లాడుతూ..నేటి సమాజంలో బాలికలు ఎదుర్కోంటున్న లింగ వివక్షత, బాల్య వివాహలు, పోషకాహర లోపం వంటి అంశాలను రూపుమాపడానికి కృషి చేయాలన్నారు.

## వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో కదిలిన తెలుగు తమ్ముళ్లు



బోనకల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త


తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించిన నిజం గెలవాలి కార్యక్రమం సందర్భంగా శుక్రవారం కృష్ణాజిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనగంచిపోలు గ్రామానికి నారా భువనేశ్వరి చేరుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం ఆద్వర్యంలో తెలుగు దేశం నాయకులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎపిలో తెలుగు దేశం భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్, మామిళ్ల నర్సింహారావు, మామిళ్ల లోకేష్, సాదినేని కొండలరావు, కంచర చిన్నప్ప, యనమద్ది ఆదయ్య, ఖమ్మం నాయకులు కేతినేని హరీష్, నున్నా నవీన్ చౌదరి, నల్లబోతు రంజిత్, సంద్ర రవికుమార్, చుండూరు రాజేశ్వరి, చావా రామారావు, నల్లబోతు సత్యనారాయణ, పద్మనాభుల నారాయణ, కర్నాటి అశ్వనికుమార్, మందపల్లి కోటి, చావా అజయ్, మధిర నాయకులు చేకూరి శేఖర్‌బాబు, చెరుకూరి కృష్ణారావు మేడేపల్లి రాణి, యలమంచిలి శివ, బెజ్జం రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ అక్రమ వసూళ్లు చోద్యం చూస్తున్న విద్యుత్ ఏఈ

బోనకల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో పాత విద్యుత్ స్థంభాలను తీసివేసి కొత్త విద్యుత్ స్థంభాలను వేసే క్రమంలో కాలనీ వాసులకు కాంట్రాక్టర్ ఉపేందర్ మధ్య శుక్రవారం తీవ్ర వాగ్వాదం జరిగింది. వివరాల్లోకి వెళ్లితే.. కాలనీ వాసులు తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్ స్తంబాలను అమర్చే విషయంలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలనఉ నరికేందుకు కాలనీ వాసుల దగ్గర అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తెలిపారు. విద్యుత్ సిబ్బంది కొన్ని ప్రాంతాల్లో కొమ్మలను నరికించడం కొన్ని ప్రాంతాల్లో వదిలేయడం జరుగుతుందని తెలిపారు. కాంట్రాక్టర్ మీ ఇళ్లపై ఉన్న కొమ్మలు నరుకుతుంటేనే విద్యుత్ స్థంభాలు వేస్తామని లేకుంటే వేయకుండా వెళ్లిపోతామని కాలనీ వాసులను వేధింపులకు గురి చేశాడని వాపోయారు. అక్రమ వసూళ్లు చేస్తున్న విషయంపై స్థానిక వైస్ఎంపిపి గుగులోత్ రమేష్ ప్రశ్నించగా నువ్వు ఎవరివి, నీకేందుకు చెప్పాలని అన్నాడని కాలనీ వాసులు తెలిపారు. ఈ వాగ్వాదం జరుగుతున్న విషయం తెలుసుకుని కాలనీకి వచ్చిన విద్యుత్ ఏఈ దొంతి ఉమామహేశ్వరరావును కాలనీ వాసులు ప్రశ్నించారు. అక్రమ వసూళ్లపై చోద్యం చూడడం సరికాదని, విద్యుత్ సిబ్బంది పని తీరు బాగోలేదని ఏఈకి కాలని వాసులు చెప్పారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్, విద్యుత్ ఎఈ, సిబ్బంది పని తీరు మార్చుకోని పక్షపాతం లేకుండా విద్యుత్ స్థంభాలు వేయాలని కాలని వాసులు డిమాండ్ చేశారు.




## గోవిందాపురం(ఎ) పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఏపీ సరిత



బోనకల్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందాపురం(ఎ) గ్రామంలో పంచాయతీ ప్రత్యేకాధికారిగా ఏఓ సర్వశుద్ధి సరిత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రతిష్టాత్మాకంగా అమలు చేయనున్న ఆరు గ్యారంటీల్లో భాగమైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలీండర్ పథకాలకు సంబంధించి అర్హులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీ ఆపీసు వద్ద ఉన్న బోరుబావి దగ్గర నుంచి వాటర్ ట్యాంక్ వరకు పైపు లైన్ ఏర్పాటు, గ్రామంలో పాఠశాల నిర్మాణం, రెండు అంగన్‌వాడీల భవనాల మర్మమతుల ప్రణాళికలు పంపించాలని ప్రత్యేకాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పరశురాం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు, నాయకులు బాగం నాగేశ్వరరావు, భాగం శ్రీనివాసరావు, కావూరి వెంకట్రావ్, షేక్ రంజాన్, వడ్డెబోయిన ఉపేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### ప్రత్యేకాధికారికి సన్మానం

గోవిందాపురం పంచాయతీకి ప్రత్యేకాధికారిగా వచ్చిన ఏఓ సరితకు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ బాగం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం సర్పంచ్ గా ప్రజలు ఆదరించారని, సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపట్టినట్టు తెలిపారు. ప్రత్యేకాధికారిగా వచ్చిన సరిత కడా గ్రామ సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేయాలని, గ్రామస్తులు సహకారం అందించాలని కోరారు. తనవంతు సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి సరితను గ్రామ పెద్దలు బాగం పాపారావు, మేరదమెట్ల రాజారావు, వక్కంతుల నారాయణరావు, బాగం మదుసూదన్‌రావు, కావూరి వెంకట్రావ్, కావూరి శంకర్‌రావు, కావూరి జనార్ధన్, బాగం నాగేశ్వరరావు, గుండపనేని బాబు, షేక్ రంజాన్, వడ్డెబోయిన ఉపేంద్ర తదితరులు సత్కరించారు.

## పారిశుద్ధ్య పనులను ప్రత్యేక అధికారి అనూష గ్రామ కార్యదర్శులతో కలిసి పరిశీలన

ఎర్రుపాలెం,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త ః

మండల పరిధిలోని మామునూరు, చొప్పకట్లపాలెం గ్రామాలలోజరుగుతున్న పారిశుద్ధ్య పనులను ప్రత్యేక అధికారి జి అనూష గ్రామ కార్యదర్శులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రభుత్వం ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలపడంతో గ్రామాలలోని అన్ని విధుల్లో పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలోని సైడ్ డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ లేకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయితీ సిబ్బందికి తెలిపారు. మామునూరు అంగన్వాడీ సెంటర్‌ను పరిశీలించి చిన్నారులకు, గర్భిణీలకు అందుతున్న పౌష్టికాహారంను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్ర పరిసర ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి పారిశుద్ధ్య పనులపై అవగాహన కల్పించారు. గ్రామంలో మురికి నీరు లేకుండా ప్రతిరోజు పంచాయితీ సిబ్బంది పరిశీలించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ, మొక్కల పెంపకం, వ్యర్థాల సేకరణ, పన్నుల వసూళ్ళు తదితర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామ కార్యదర్శి, గ్రామ పంచాయితీ సిబ్బంది పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్, పవన్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు పరిశుభ్రంగా ఉంచండి...పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

**- చంద్రుగొండలో పర్యటించిన కలెక్టర్**

*చంద్రుగొండ, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

పల్లెల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి పల్లెలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా రహదారి పక్కన చెత్తను చూసి చెత్తాచెదారాన్ని తొలగించాలని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం చర్యలపై అధికారుల పర్యవేక్షణ చాలా అవసరమని అన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. తిప్పనపల్లి వైకుంఠధామం, డంపింగ్ షెడ్‌లను పరిశీలించారు. వైకుంఠ ధామంలో మొక్క నాటారు. అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో సమస్యల గురించి జెడ్పీటీసీ వెంకటరెడ్డి కలెక్టర్‌కు తెలియజేశారు. మన ఊరు- మన మనబడి కార్యక్రమంలో పాఠశాల ఆవరణ అంతా చదును చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆల పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావును ఆదేశించారు. వర్షం వస్తే పాఠశాలలో నీళ్లు




నిలుసునతన్నాయని, నీళ్లు నిలవకుండా చూడాలని హెచ్ఎం కృష్ణకుమారిని కలెక్టర్ ఆదేశించారు. నీళ్లన్నీ మురుగు కాలువ ద్వారా బయటకు వెళ్లేలా చూడాలన్నారు. పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. చంద్రుగొండలో పబ్లిక్ టాయిలెట్‌లు ఏర్పాటు చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఆమెతో పాటు జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్, మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, తహసీల్దార్ సాదియా సుల్తానా, ఎంపీపీ పార్వతి, ఎంపీడీవో రేవతి, ఎంపీటీసీలు దారా వెంకటేశ్వరరావు, లంకా విజయలక్ష్మీ, ఎంపీవో తోట తులసీరాం, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

***- నెలావదిహేను రోజుల పాటు టీచర్లకు ఎలాంటి సెలవులు ఇవ్వకూడదు : కలెక్టర్***

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు



సమీపిసునతన్నందున నెలా పదిహేను రోజుల పాటు ఉపాధ్యాయులకు ఎలాంటి సెలవులు ఇవ్వకూడదని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు సమీపిస్తున్నందున సిబ్బందికి సెలవులు నియంత్రణ చేయాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. సబ్జెక్ట్‌ల్లో వెనుకంజలో విద్యార్థులపై ప్రత్యేకంగా మరింత ఫోకస్ పెట్టాలని అన్నారు. గత ఏడాది ఈ పాఠశాలలో 84 శాతం ఫలితాలు వచ్చాయని, ఈ ఏడాది నూరుశాతం ఫలితాలు రావాలని సూచించారు. విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. విద్యార్థులను ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకొని ఈ నెల రోజులు చాలా కీలకమని బాగా శ్రద్ధ పెట్టాలని సూచించారు. బాగా చదువుకొని ఇంజనీర్లు, డాక్టర్లు, సైంటిస్టులుగా ఎదిగి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.




## ఘనంగా పీఆర్‌టీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం





*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

పీఆర్‌టీయూ టీఎస్ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని బాబూక్యాంప్‌లోని ఎంఈవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, బి.రవిలు పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. 23 మండలాలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న ఏకైక సంఘం పీఆర్‌టీయూ అని, ఎన్నో జీవోలు సాధించిన చరిత్ర తమ సంఘానికి ఉందని అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి సహకరిస్తూనే సమస్యల సాధనకు ఉద్యమానికి సంఘం సిద్ధమవుతుందని అన్నారు. ఐఆర్ పెంపు, పీఆర్‌సీ, సీపీఎస్ రద్దుతో పాటుగా ఐఈఆర్‌పీ, కేజీబీవీ, గురుకుల, ఆశ్రమ పాఠశాలల సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, సాయిబాబు, దేవాసింగ్, వెంకటేశ్వర్లు, సాల్మన్ రెంరెడ్డి, సుధారాణి, జహంగీర్ షరీఫ్, నర్సయ్య, దుర్గారాశి సుధారాణి, జేబి రాణి, శ్రీనివాసరావు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ రీజియన్ జనరల్ బాడీ సమావేశం విజయవంతం



*కొత్తగూడెం, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో రీజియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథిగా జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఏరియా ఉపాధ్యక్షుడిగా తనను నియమించడం జరిగిందని అన్నారు. ఆలిండియా ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, త్యాగరాజన్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్యాట్రోల్ లీడర్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన జీఎం





*కొత్తగూడెం, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన పాఠశాల విద్యార్థులకు నిర్వహించే ఐదు రోజుల ప్యాట్రోల్ లీడర్ శిక్షణా శిబిరాన్ని శుక్రవారం సింగరేణి కాలరీస్ డిస్టిక్ట్ హెడ్ క్వార్టర్స్ చిల్డ్రన్స్ పార్కులో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జీఎం పర్సనల్ పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో స్కౌట్స్ విద్యార్థులకు దేశభక్తి నాయకత్వ లక్షణాలు, విపత్తుల సమయంలో ధైర్యంగా ముందుకు వెళ్లి సేవ చేసే విధంగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవర్చుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహదపడుతుందని అన్నారు. అందుకే యువతను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని, ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం సుశీల్‌కుమార్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐటీయూ పోరాట ఫలితమే మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ టీచర్లుగా ప్రమోషన్లు





*కొత్తగూడెం, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

మినీ అంగన్‌వాడీ టీచర్లకు మెయిన్ టీచర్లుగా ప్రమోషన్లు సీఐటీయూ పోరాట ఫలితమేనని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారీ, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మ పేర్కొన్నారు. ప్రమోషన్ పొందిన సందర్భంగా కొత్తగూడెం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ అధ్యక్షతన విజయోత్సవ సభను నిర్వహించారు. సీఐటీయూ నాయకత్వంలో జరిగిన సుదీర్ఘ సరమశీల పోరాటాలు సమ్మె ఫలితంగా ప్రమోషన్ సాధించుకున్నారని అన్నారు. పోరాటం చేయని వారు పోరాటాన్ని విచ్చిన్నం చేసిన కొన్ని శక్తులు ఈ విజయం తమ పోరాటమని గొప్పలు చెప్పుకోవడం వారి దిగజారుతనానికి నిదర్శనంగా సీఐటీయూ పేర్కొంది. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీను, దొడ్డా రవికుమార్, నభి, వీరన్న, సత్య, భూక్యా రమేష్, ఎం.విజయశీల, కృష్ణవేణి, రాధ, సూరమ్మ, హేమలత, లలిత, పాయం రాధకుమారి, శకుంతల, ఫాతిమ, కళావతి, భాను, ఆదిలక్ష్మీ, సంధ్య, సావిత్రి, ఈశ్వరి, రాణి, జ్యోతి, సుజాత, వెంకటరమణ, బాయమ్మ, సవలం శారద పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రోత్సహిస్తుంది

*కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*



ప్రతిభావంతులైన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ప్రోత్సహిస్తుందని డీవైఎస్‌వో టి.సీతారాం అన్నారు. ఈ నెల 7,8 తేదీల్లో హన్మకొండ జోహార్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 15 బాలబాలికల యువతీ, యువకుల రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన 20 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పలు కేటగిరిల్లో జరిగిన పోటీల్లో జాతీయ స్థాయి క్రీడాకారులతో సైతం తలపడి అత్యంత ప్రతిభ కనపర్చి పదిమంది పతకాలు గెలుపొందగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశీహుస్సేన్, నిహారిక, వెంకటేశ్వర్లు, పీఈటీలు, పీడీలు రవి, శ్వేత పాల్గొన్నారు.

## గ్యాస్ కనెక్షన్ కన్స్యూమర్ దరఖాస్తుల పరిశీలన



*చుంచుపల్లి, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*

ప్రజాపాలన గ్యాస్ కనెక్షన్ కన్స్యూమర్ దరఖాస్తుల ఇంటింటి సర్వే పరిశీలన ప్రక్రియను ఆర్డీవో శిరీష పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ఆమె దగ్గరుండి పరిశీలించి ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్రామసభల్లో గ్యాస్ సబ్సిడీ కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల గ్యాస్ కనెక్షన్ కన్స్యూమర్ ఆన్‌లైన్ ప్రక్రియ ఇంటింటి సర్వేలో భాగంగా నేడు, రేపు రెండు రోజుల పాటు టీములు పరిశీలిస్తారని, ధరఖాస్తు దారులు సహకరించాలని కోరారు. విద్యానగర్ కాలనీ పంచాయతీలోని ఎన్‌కేనగర్ కాలనీ పంచాయతీల్లో సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు భూమిక, బొంతు బాబురావు, బిల్ కలెక్టర్లు సురేష్, వంశీ, నిఖిల్ పాల్గొన్నారు.

## 16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

*జూలూరుపాడు, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:*



ఈ నెల 16వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గోడప్రతులను ఆవిష్కరించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని, నాలుగు లేబర్ కోడ్స్, ఎన్ఈపీ చట్టం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, కాల పరిమితి ముగిసిన అన్ని షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ల కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించాలని 2021లో విడుదల చేసిన 5 కనీస వేతనాల జీవోలను వెంటనే గెజిట్ చేసి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, యాసా నరేష్, గార్లపాటి వీరభద్రం, కూరాకుల నరసింహారావు, మంద బాబు, రాయల సిద్దు పాల్గొన్నారు.

## పర్యటించిన మున్సిపల్ కమీషనర్ స్వామి



పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి శుక్రవారం కరకవాగుకాలనీలో పర్యటించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ఆయన శుక్రవారం ఉదయం వార్డుల్లో తిరుగుతూ రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. స్థానిక సమస్యలను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు.

## పీహెచ్‌సీకి లేళ్ల ఆర్థిక సాయం



జూలూరుపాడు, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
జూలూరుపాడు సీహెచ్‌సీలో వైద్య విభాగంలో ఒక పరికరం పాడైపోయి దంత వైద్య సేవలు నిలిచిపోయాయని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, జలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి వైద్య పరికరం మరమ్మతుల నిమితనతం రూ.15 వేలు పీహెచ్‌సీకి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వ వైద్యులు హాస్పిటల్ సిబ్బంది ఆయన సహృదయంతో చేసిన సహాయానికి ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, డాక్టర్ రాకేష్ కమార్, డాక్టర్ తేజస్వీ, దంత వైద్యులు దీప్తి, డాక్టర్ వినోద్, ఆరోగ్యమిత్ర రాధాకృష్ణ, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్ల ధర్నా



కొత్తగూడెం, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
రెండు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంవీ అప్పారావు పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు సమయానికి అందక ఆశా వర్కర్లు నానా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రవికుమార్, గత్తల శ్రీను, సత్య, ఝూన్సీ, ధనలక్ష్మీ, రుక్మిణి, హేమ, సుశీల, భాగ్య, రమణ, పుష్ప పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పించాలి

బచ్చన్నపేట, ఫిబ్రవరి9 ప్రభాతవార్త :
కాంగ్రెస్‌పార్టీలో గత ఇరవై సంవత్సరాల నుంచి పార్టీకోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గంగరబోయిన మహేందర్ అన్నారు. పార్టీ ఉనికి కోసం పాటుపడే నిజమైన కార్యకర్తలను గుర్తించి రాబోయే రోజుల్లో నామినేట్‌ప దవులు ఇవ్వాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అన్ని ఆలోచించి నిజమైన కార్యకర్తలకు, రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి, మండలస్థాయి పదవులు గత అసెంబ్లీ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీకోసం కష్టపడి అధిక మెజార్టీ తీసుకొచ్చిన మండ లాల ను, గ్రామాలను గుర్తించి గౌరవమైన పదవులలో స్థానం కల్పించాలని కోరారు.

## జీఎంను కలిసిన నూతన ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్



కొత్తగూడెం, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఎండీ రజాక్ శుక్రవారం ఏరియా జీఎం శాలెంరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం తనను నూతనంగా నియమించినట్లు జీఎంకు తెలిపి తన నియామక పత్రాన్ని జీఎంకు అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల రెండు నెలల పెండింగ్‌లో ఉన్న పారితోషకాలు తక్షణమే చెల్లించాలి



పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
ఆశా వర్కర్ల రెండు నెలల పెండింగ్‌లో ఉన్న పారితోషకాలు తక్షణమే చెల్లించాలని, తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంవీ అప్పారావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పారితోషకాలు ఇంకా రాలేదని, గతంలో ప్రతీ నెలా రెండో తేదీన పారితోషకాలు ఆశా వర్కర్ల అకౌంట్‌లో పడేవని, కానీ ఇప్పుడు రెండు నెలలు దాటినా ఆశవర్కర్లకు నేటికీ పారితోషకాలు ఆశా వర్కర్లు అకౌంట్లలో పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారితోషకాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబాల అవసరాల కోసం అప్పుచేసి బతకాల్సిన దుర్భర పరిస్థితి నెలకొందని, వెంటనే ఆశా వర్కర్లను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రవికుమార్, గద్దల శీను, సత్య, ఝూన్సీ, ధనలక్ష్మీ, జయ, రుక్మిణి, హేమ, సుశీల, భాగ్య, రమణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## కాసాని ఐలయ్యను సన్మానించిన కొత్వాల



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
సీపీఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్యను ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. పాత పాల్వంచలో కొత్వాల నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన కాసానిని ఆయన ఆహ్వానించి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, జునుమాల నగేషన, కందుకూరి రాము పాల్గొన్నారు.

## తండ్రి ఆచూకీ కోసం కొడుకు ఫిర్యాదు

పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:



తన తండ్రి ఇటీవల ఈ నెల 2వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయాడని, తన తండ్రి ఆచూకీ తెలపాలని కొడుకు పాల్వంచ పోలీసులను ఆశ్రయించాడు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... జగన్నాథపురం గ్రామానికి చెందిన జాటోత్ ఆము లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే 2వ తేదీన ఇంటికి రాకపోవడంతో ఆయన కుమారుడు జాటోత్ రమేష్ తమ బందువులు, చుట్టుపక్కల ప్రాంతాలు, మిత్రులను సంప్రదించాడు. అయినా తన తండ్రి ఆచూకీ తెలియరాకపోవడంతో పాల్వంచ పోలీసులను ఆశ్రయించాడు. ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఆంగ్ల ఐపాస్ పుస్తకాన్ని ఆవిష్కరించిన డీఈవో



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో పదవ తరగతిఆంగ్లంలో 100 శాతం విజయం సాధించేందుకు ఉపయోగపడే ఐపాస్ పుస్తకాన్ని డీఈవో వెంకటేశ్వర చారీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... పదవ తరగతి ఆంగ్లంలో అత్యధిక మార్కులు, వంద శాతం రిజల్టు సాధించేందుకు ఐపాస్ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కొత్తగూడెం జిల్లా యూనిట్‌ను డీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్ దస్తగిరి, షేక్ మీరా హుస్సేన్, జహంగీర్ షరీఫన, వెంకన్న, మాధవరావు, ఏఎంవో నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌లు పాల్గొన్నారు.

## డాన్స్ పోటీల్లో రుచిత శ్రీరక్ష ప్రతిభ



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
హైదరాబాద్‌లో స్వర విహార ఆర్ట్ అండ్ కల్చరల్ సెలబ్రేషన్ కార్యక్రమంలో అనేక జిల్లాల నుంచి డాన్స్ పోటీ కార్యక్రమాలు జరిగాయి. అందులో భాగంగా పాల్వంచ నుంచి జై సంతోషిమాత నాట్య నిలయం నాట్య గురువు వరలక్ష్మి ఆధ్వర్యంలో వెళ్లిన బృందంలో పాల్వంచ రక్ష ఆస్పత్రి గణేష్ కుమార్తె రుచితశ్రీరక్ష చిన్నారికి ప్రత్యేకమైన అవార్డు లభించింది. ఈ అవార్డు ప్రోగ్రాం నిర్వాహకులు జయరాజన్, ప్రముఖ సినీ హాస్యనటుడు, మాజీమంత్రి బాబుమోహన్ చేతుల మీదుగా అందించారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అవగాహన సదస్సు





పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సీనియర్ నాన్ కమీషన్డ్ ఆఫీసర్ కే.రాజేష్, నాన్ కమీషన్డ్ ఆఫీసర్ దేవాకాంత మిశ్రాలు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎంపికలకు అవగాహన సదస్సులో భ్రాగంగా పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో, లక్ష్మీదేవిపల్లిలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వల్ల ఉపయోగాలు, ఎయిర్ ఫోర్స్‌లో అవకాశాలు, ఎంపిక విధానాలను వివరించారు. జిల్లా యువజన, క్రీడల అధికారి టి.సీతారాం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హత గల విద్యార్థులకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అగ్నిపథ్ వాయు విభాగంలో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ వెబ్ సైట్ ద్వారా 11.2.2024 లోగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచననరాణి, పాల్వంచ ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య, లక్ష్మీదేవిపల్లి కాలేజీ ప్రిన్సిపాల్ హవీలా, ఉదయ్‌కుమార్, తిరుమలరావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కలెక్టర్ ప్రియాంక ఆలను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

# ఆశ్రమాలు అట్టర్ ఫ్లాప్

**-ప్రతి సంవత్సరం వెనుకబడుతున్న విద్యాప్రమాణాలు**

**-ఉత్తీర్ణత శాతం తగ్గడంతో ఆందోళనలో తల్లిదండ్రులు**

**-అధికారుల పర్యవేక్షణలోపమే అందుకు కారణం**

**-ఈ యేడాదైన ఉత్తీర్ణత శాతం పెరుగునుందో వేచిచూడాలి..?**



**ఇల్లెందు, ప్రభాతవార్త:**

ఆశ్రమ పాఠశాలలు అట్టర్ ఫ్లాఫ్ అవుతున్నాయి. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుంది. ఏజెన్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సత్సంకల్పంతో ఆశ్రమ పాఠశాలలను మారుమూల ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. మౌలిక సదుపాయాలు రూపకల్పనతో అన్ని హంగులు కల్పించారు. ఐనప్పటికీ ఏజెన్సీలో విద్య వెనకబడింది. ప్రతి సంవత్సరం విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

వేలాది మంది విద్యార్థులు. రూ.వందలాది కోట్లు. అర్హులైన ఉపాధ్యాయులు. అందుకుతోడు పర్యావవేక్షణ అధికారులు. పైగా ఐటీడీఏ ప్రత్యేక పర్యావేక్షణ. ఐనప్పటికీ ఇల్లెందు ఏజెన్సీలో ఆశ్రమాల్లో విద్య వెనుకబడుతుంది. ప్రతి ఏడాది ఉత్తీర్ణత శాతం తగ్గుతోంది. కోవిడ్ వచ్చిన అనంతరం విద్యాప్రమాణాలు మరింత క్షీనించాయనే చెప్పొచ్చు. అందుకు పర్యావేక్షణ లోపమేనని విశ్లేషకులు అంటున్నారు. ఫలితంగా తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సుదూరంగా విద్యాభ్యాసం చేస్తున్న తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని భావిస్తున్న తల్లిదండ్రులకు ఈ పరిణామం చేదులాంటిది. ఇంకా తల్లిదండ్రులలో పిల్లలపై ఆశలు సన్నగిల్లలేదు. తమ పిల్లలు తప్పనిసరిగా ఉన్నత ఫలితాలతో ఉన్నత శిఖరాలకు వెలతారనే భావిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షణ చేపట్టి తప్పులు సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఒకప్పుడు అన్నిరంగాల్లో రాణింపు**

ఏజెన్సీలో చదువుతున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఒకప్పుడు అన్నిరంగాల్లో రాణించేవారు. క్రీడా, విద్యతోపాటు ఖండాలు దాటి వెల్లిన చరిత్ర ఉంది. ఇప్పటికీ పలువురు విదేశీ గడ్డలపై ఉన్నతమైన హోదాల్లో నౌకర్లు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని సౌకర్యాలు హంగులతో వసతులు ఏర్పాటు చేసినప్పటికీ ఫలితం శున్యమైంది. పర్యావేక్షణపై దృష్టి సారించకపోవడంతో విద్య వెనుకబడింది. ఇప్పటి ప్రభుత్వమైన ప్రత్యేక దృష్టి సారించి ఏజెన్సీ విద్యార్థులో వెలుగును నింపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా ఏడాదికోసారి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో పాటు పాఠశాలల హెచ్ఎం, వార్డెన్‌లతో సమీక్ష నిర్వహించి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాల్సిన ఆవశ్యత ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి తపపిల్లలపై అపోహలను తొలగించాల్సిన సమయం ఆసన్నమైంది.

**కొట్టొచ్చినట్లు కనబడుతున్న సమన్వయలోపం**

ఇల్లెందు ఏటీడీవో పరిధిలో మొత్తం 19 ఆశ్రమాలు, ఎస్ఎమ్ఎస్ హాస్టళ్లు ఉన్నాయి. హెచ్ఎం, వార్డెన్‌లకు సమన్వయలోపం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఆధిపత్యపోరు స్పష్టమవుతున్నట్లు తేటతెల్లమవుతుంది. విద్యతో పాటు మెనూ పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చాలా చోట్ల పలుమార్లు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆరోపించిన దాఖలాలు ఉన్నాయి. నిజం చెప్పాలంటే కొన్ని ఆశ్రమాల్లో మెనూ బాగాలేదని ఇంటికి వెళ్లిన విద్యార్థులు కూడా ఉన్నారు. వీటన్నింటి పరిశీలించే అధికారులు ఉండాలి. ఉపాధ్యాయులకు, అధికారులకు గత కొన్ని రోజులుగా వార్ నడుస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. వారి ఆధిపత్య పోరులో విద్యార్థులు నలిగిపోకూడదు. విద్య ప్రమాణాలు వెనకబడిపోకూడదు. ఇప్పటికైనా ఆశ్రమాలతో పాటు ఎస్ఎమ్ఎస్ హాస్టల్‌లలో తగిన సౌకర్యాలు కల్పించాలి. విద్యార్థులను కేవలం విద్యకే పరిమితం చేయాలి. లేకపోతే ఏజెన్సీలో విద్య మరింత కుంటుపడే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా ఐటీడీఏ పీఏతో పాటు డీడీ ప్రత్యేక దృష్టి సారించి ఇల్లెందు ఏటీడీవో పరిధిలపై సమీక్ష చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఏంతైనా ఉంది.



## ఈ నెల 14వ తేదీ వరకు వీవీప్యాట్, ఓటింగ్ యంత్రాల మొదటిస్థాయి పరిశీలనను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:**



శుక్రవారం ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్లు మొదటిస్థాయి పరిశీలనను జిల్లా కలెక్టర్ డాక్ట్ ప్రియాంక ఆల పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లాకు 1600 కంట్రోల్ యూనిట్లు, 2800 వీవీ ప్యాట్‌లు, 1500 బ్యాలెట్ యూనిట్లు వచ్చినట్లు చెప్పారు. నేటి వరకు 790 యూనిట్లు ప్రాథమిక పరిశీలన పూర్తి అయినట్లు చెప్పారు. ఈ నెల 14వ తేదీ వరకు అన్ని యూనిట్లు పరిశీలన ప్రక్రియ పూర్తి అవుతుందని చెప్పారు. ప్రాథమిక మొదటి దశ ప్రక్రియ భద్రత, సీసీ టీవీలు పర్యవేక్షణలో జరుగుతున్నట్లు చెప్పారు. ఎన్నికలు నిర్వహణలో ఈవీఎంల మొదటి విడత పరిశీలన చాలా ముఖ్యమైందని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాతమికంగా పరిశీలన జరిపేందుకు ఈసీఐఎల్‌కు చెందిన సాంకేతిక నిపుణుల బృందం ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారరు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, సిబ్బంది నవీన్, అశోక్ పాల్గొన్నారు.

## కష్టపడితే చక్కని ఫలితాలు మీవే

**-పీ.శ్యాంకిరణ్ ఐటీసీ బీపీఎల్ జీఎం**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

కష్టపడితే చక్కని ఫలితాలు మీవేనని ఐటీసీ బీపీఎల్ జనరల్ మేనేజర్ (హెచ్.ఆర్) పీ.శ్యాంకిరణ్ పేర్కొన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపల్ ఎం.దేవదాసు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కేరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రణాళిక ప్రకారం విద్యనభ్యసించాలని సూచించారు. తమతమ మార్కులు వస్తాయనేది ప్లాన్ చేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. ఐటీసీ సంస్థ తరుపున కష్టపడే పిల్లలకు సహకారం అందజేస్తామని వెల్లడించారు. భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు ఐఐటీ, ఎన్ఐటీ సీట్లు సాధించడం గొప్పదైన విషయం అన్నారు. వీరికి చక్కని శిక్షణ ఇస్తున్న ప్రిన్సిపాల్, స్టాఫ్‌ను ఆయన అభినందించారు. ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ .. గిరిజన గురుకుల విద్యాసంస్థకు తమ సహాయ సహాకారాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని తెలిపారు. ప్రిన్సిపల్ ఎం.దేవదాసు మాట్లాడుతూ .. గిరిజన పిల్లలకు సహకరిస్తున్న ఐటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాఠశాల టీచర్స్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు భద్రాచలం నుండి 50 ప్రత్యేక బస్సులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

శ్రీసమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్ళుటకు గాను మేడారానికి భద్రాచలం డిపోకు 50 ప్రత్యేక బస్సులను కేటాయించడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సీ.హెచ్.వెంకన్న శుక్రవారం ఖమ్మంలో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. గతంలో పరస్పర సమన్వయంతో భక్తుల సౌకర్యార్థం బస్సులు ఆపరేట్ చేసిన విధంగా ఈ సారి కూడా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా ఉండడం కోసం తగిన ప్రణాళికలను రూపొందిచండం జరిగిందని అన్నారు. జాతర పాయింట్‌ల నుండి ప్రత్యేక బస్సులను ఈ నెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు నడుపబడునని వెల్లడించారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు మినహాయించి, మిగిలిన ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సుల సమయాలలో ఎటువంటి మార్పు లేదని, సదరు సర్వీసులన్ని యధావిధిగా ఆయా రూట్‌లలో నడుపబడతాయని పేర్కొన్నారు. మేడారం జాతర సర్వీసులకు సంబంధించిన లేదా ఇతర సర్వీసుల సమాచారం తెలుసుకోవడానికి 9959225987 నెంబర్‌లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## గిరిజన విద్యార్థులను చైతన్యవంతులను చేయడం అభినందనీయం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు గ్రామాలలోని గిరిజన ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడంలో అత్యంత ఉత్సాహం చూపి వారిలో చైతన్య స్ఫూర్తిని నింపి వారి భవిష్యత్తు బంగారు బాటలో పయనించేలా కృషి చేయడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సేవా కార్యక్రమాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను పీవోకు అందజేశారు. అనంతరం పీవో మాట్లాడుతూ .. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామంలో ఈ నెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు 70 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ఆ గ్రామంలో ఉదయం రోజు కొకటి సేవా కార్యక్రమాలు, సాయంత్రం ఇంటింటికి తిరిగి ప్రజలకు వివిధ స్థితిగతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజలలో చైతన్యం వెల్లి విరుస్తుందని అన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లే కాక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు గ్రామంలోని ప్రజలు పాల్గొని విద్యార్థులు చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహాకారాలు అందించడం చాలా సంతోషమని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని మీరు చేస్తున్న అవగాహణ కార్యక్రమాలు ప్రజలకు తమ వంతుగా వారికి తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.బీ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా గృహజ్యోతి పథకం సర్వేకు శ్రీకారం

**- వినియోగదారులు మీటర్ రీడింగ్‌కు సహకారం**
**- పక్కాగా ఆధారాలతో సర్వీసులు అనుసంధానం**
**- ఎక్కడా పొరపాట్లు జరగకుండా చర్యలు**
**- ఉచితంగా 200 యూనిట్లు అమల్లోకి**

రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 09:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారంటీల పథకాల్లో ఆరునూరైనా ఈ పథకాలను పకడ్బందీగా పక్కా ప్రణాళికతో అమలు చేయాలని లక్ష్యం దిశగా నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ఆదేశాలు పురస్కరించుకొని విద్యుత్‌శాఖ గ్రామాల బాట పట్టి ఇంటింటా గృహజ్యోతి పథకం సర్వేకు శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు



విద్యుత్ వినియోగదారులకు మీటర్ రీడింగ్ బిల్లులు కొట్టేవారికి సహకారం అందించాలని నియమితులైన ఆ శాఖ అధికారులు సిబ్బంది గ్రామాలబాట పట్టారు. ప్రతి వినియోగదారుడి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన ఉచితంగా 200 యూనిట్లలోపు విద్యుత్‌ను పొందటానికి పక్కా ఆధారాలతో సర్వీసులు ఉన్న వినియోగదారులు మీటర్ రీడింగ్‌కు అనుసంధానం చేసుకోవడానికి వెసులుబాటు కల్పించింది. విద్యుత్ శాఖ వారు సర్వేకు వచ్చినపుడు ఫార్మట్‌లో పొందుపరచిన రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, సర్వీసునెంబరు, ప్రజాపాలన దరఖాస్తునెంబరు తప్పనిసరిగా వారికి అందచేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా 589 గ్రామ పంచాయితీలు శివారు గ్రామాల్లో సైతం చురుగ్గా జరుగుతుంది. గృహజ్యోతి పథకానికి సంబంధించిన లబ్దిదారులు వారివారి ఇండ్ల దగ్గర లేని సమయంలో కూడా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఖచ్చితంగా వారు పొందేవిధంగా మార్గదర్శకాలు రూపొందించింది. వీటితోపాటు గృహ సొంత యజమానులు అద్దెకు నివసిస్తున్న వారు సైతం ఈ పథకానికి అర్హులని ప్రకటించడంతో వారు కూడా ఈ 200 యూనిట్లు పొందవచ్చని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. ఒకవేళ బిల్‌కలెక్టర్ ఇంటికి వచ్చినప్పుడు అందుబాటులో లేని వినియోగదారులు బిల్లింగ్ సమయంలో తెల్లకాగితంపై రేషన్‌కార్డు నెంబరు, ఆధార్‌కార్డు నెంబరు, ప్రజాపాలన దరఖాస్తు సంఖ్య, మొబైల్ నెంబర్ రాసి మీటర్ పై అంటించాలని ఇంటివద్ద ఎవరు లేకపోయిన సిబ్బంది ఆయా వివరాలు నమోదు చేసుకోవడానికి సులభంగా ఉంటుందని జిల్లా విధ్యుత్‌శాఖ నియంత్రణమండలి ఆపరేషన్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ తెలిపారు.






## సాకేతపురంలో గోటితలంబ్రాలు వలిచే ప్రక్రియ ప్రారంభం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలోని సాకేతపురం ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం పుష్య అమావాస్యను పురస్కరించుకుని ఉదయం 5 గటల నుండి ఆంజనేయస్వామికి, ఉమా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేకమైన పూజలు, అభిషేకాలు భక్తులకు నిర్వహించుకున్నారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు భద్రాద్రి రామచంద్రస్వామి వారి పెళ్ళి కొరకు గత 8 సంవత్సరాలుగా స్వామి సన్నిధిలో గోటి తలంబ్రాలు, వలుచు కార్యక్రమాన్ని ధర్మజాగరణ సమితి సాకేతపురం శాఖ వారి ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం భక్తులందరికి సుమారు 300ల మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాకేతపురం ఆంజనేయస్వామి సేవా సమితి, ఆంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు (ధర్మకర్త) ఎం.వీ.సుబ్రహ్మణం, సేవా సమితి సభ్యులు, భక్తులు పప్పు శర్మ, సతీష్, వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, ఎం.సుబ్బారావు, సురేష్, గోవిందరెడ్డి. వై.కామేశ్వరరావు, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీఅన్నపూర్ణా సమేత శ్రీరామలింగేశ్వర స్వామి వారి కళ్యాణమహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని మిథిలానగర్‌లోని అన్నదాన సత్రం ఎదురుగా గల గోవింద స్వామి వారి మఠం నందు శ్రీఅన్నపూర్ణా సమేత శ్రీరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం (శివాలయం)లో కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రారం భమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉదయం శ్రీమహాగణపతి పూజ, పుణ్యాహవచన, ప్రాయశ్చిత్తము, గోపూజ, పంచగవ్య ప్రాశనము - దీక్షా ధారణ, యాగశాల ప్రవేశము, అఖండ స్థాపన, యోగిని, వాస్తు, క్షేత్రపాలక నవగ్రహ, సర్వతో భద్ర మంటప ఆవాహనలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం నందు శ్రీగణపతి స్వామి వారికి దూర్వాయుగ్మ పూజ (గరిక), శ్రీ అన్నపూర్ణ దేవతకు లలితా సహస్రనామ పూజ, అంకురారోపణ ధ్వజారోహణ అగ్నిమథన, కుండ సంస్కారము, వాస్తు హోమము, గణపతి హోమము, ఛండీ సప్తశతి హోమం, నీరాజన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వినియోగం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని శ్రీస్వామి వారి సేవలో తరలించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కాపా రామసీతమ్మ, కాపా కృష్ణప్రసాద్, కాపా రవీంద్రనాథ్, డా. కాపా భానుప్రసాద్‌లు పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## జీసీసీ అధికారులు ఈ నెల 14లోగా ప్రతిపాదనలు సమర్పించాలి



**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :

జీసీసీ ద్వారా నిర్వహించబడుతున్న సొసైటీలలో వస్తువుల యొక్క ఇన్‌కం టాక్స్, జీఎస్టీకి సంబంధించిన వివరాలతో పాటు ముష్టిగింజలు ఏజెన్సీ ఏరియాలో ఎక్కడ పండుతున్నాయో సర్వే నిర్వహించి ఈ నెల 14వ తేదీ లోపు ప్రతిపాదనలు సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ సంబంధిత జీసీసీ మేనేజర్లకు ఆదేశించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో జీసీసీ సొసైటీ మేనేజర్‌లతో జీసీసీ ద్వారా నిర్వహించబడుతున్న కార్యక్రమాలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జీసీసీ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు, అలాగే గురుకులం కళాశాలలు, పాఠశాలలు, పీఎంహెచ్ హాస్టల్‌కు సరఫరా అవుతున్న సామాన్లు నాసిరకంగా కాకుండా చాలా మన్నికైనవి మాత్రమే సకాలంలో సరఫరా చేయాలని, వాటికి సంబంధించిన వివరాలు ప్రతీది రిజిష్టర్‌లో పొందుపరచాలని అన్నారు. అలాగే మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనుల నుండి సేకరిస్తున్న అటవీ ఫలాలు మధ్య దళారులు దోచుకోకుండా నేరుగా జీసీసీకే విక్రయించేలా సంబంధిత మేనేజర్‌లు జీసీసీ సిబ్బంది గిరిజనులకు అవగాహణ కల్పించాలని, అలాగే అటవీ ఫలాలు జీసీసీకి గిరిజనులు తరలించి వెంటనే వారికి సంబంధించిన పైకం సకాలంలో అందజేయాలని మేనేజర్‌లకు ఆదేశించారు. అశ్వారావుపేట మండలం వినాయకపురం, పాల్వంచలో నూతనంగా ఏర్పాటు చేసే పెట్రోల్‌పంపులకు సంబంధించి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ వచ్చినందుకు పెట్రోల్ పంపులు నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. ముష్టిగింజల సేకరణ విషయంలో మాత్రం ఎటువంటి అలసత్వం వహించకుండా, ప్రతి గ్రామంలో సర్వే చేసి సంబంధిత లోకల్ డీలర్‌లను సంప్రదించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, జీసీసీ మేనేజర్ భద్రాచలం దావీద్, పాల్వంచ లక్ష్మీజో, ఇల్లందు లక్ష్మణ్, దమ్మపేట నరసింహారావు, జీసీసీ కార్యాలయం అకౌంటెంట్ ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ లోకల్ ట్రేడ్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

**-అధ్యక్ష కార్యదర్శులుగా టి.అశోక్, ఎస్‌కే.జానీ ఎన్నిక**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

గ్రానైట్ లోకల్ లేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా తక్కెళ్ళపల్లి అశోక్, ఎస్‌కే.జానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా కోశాధికారిగా మారబోయిన నవీన్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ ఎన్నిక శుక్రవారం తమ సంఘ కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగింది. సంఘ గౌరవ సలహాదారులుగా ఉన్న ఆదాలత్ నరేందర్ బండి కృష్ణారావు వెంపటి ఉపేందర్ కార్యక్రమాన్ని నడిపించారు. వెంపటి ఉపేందర్ అధ్యక్షతన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. తమ సంఘం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తామని సభ్యుల ఆకాంక్షలకు అనుగుణంగా కమిటీ



పని చేస్తుందని పేర్కొన్నారు. కమిటీలో ఉపాధ్యక్షులుగా అబ్దుల్ రహీం, సంయుక్త కార్యదర్శిగా కత్రం శేషగిరి, ఈసీ సభ్యులుగా మొత్తం 12 మందిని ఎన్నుకున్నారు. ఎస్‌కే.ఫరూక్, అక్కినపల్లి శ్రీకాంత్, నల్లగట్ల వెంకటేశ్వరరావు, గుండెబోయిన రమేష్, డి.గంగరాజు, ఎం.రామ్మూర్తితో పాటు మరికొందరు ఈసీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఆ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.




# పినపాక ఏజెన్సీలో సీసీ రోడ్ల కోసం రూ.10 కోట్ల నిధులు

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి9:*

పినపాక ఏజెన్సీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.10 కోట్లు స్పెషల్ గ్రాంట్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 10 కోట్లు నిధులు స్పెషల్ గ్రాంట్ ఇచ్చారని అన్నారు. ఇప్పటికికే అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ వోలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు, అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం. సైడ్ డ్రైన్‌ల నిర్మాణం, కల్వర్టల



నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మర్ని నిధులు తీసుకు వచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, అడిగిన వెంటనే నిధులు స్పెషల్ గ్రాంట్ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 14న సామూహిక అక్షరాభ్యాసం మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి9:*



ఈనెల 14న పినపాక నియోజకవర్గం మణుగూరు మండల కేంద్రంలోని అశోక్‌నగర్ గ్రామం నందు శ్రీ సిరిడి సాయిబాబా ఆలయం విఘ్నేశ్వర స్వామి మండపంలో సరస్వతి అమ్మవారి జన్మదిన సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం మహోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మణుగూరు పట్టణ పురోహితులు విస్సా వజ్జుల శేషగిరి శర్మ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సాంప్రదాయ దుస్తులను ధరించి సకాలంలో రావాలని, పూజా సామాగ్రి, పలక, బలపము ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సిలిండర్లు డోర్ డెలివరికీ టెండర్లు ఆహ్వానం

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి9:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ నుంచి ఎల్‌పీ గ్యాస్ సిలిండర్లను డోర్ డెలివరీ నిర్వహణకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం( పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ నెల 22 మధ్యాహ్నం12:00 గంటల వరకు టెండర్లు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్చేస్ విభాగం నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మణుగూరు మండలంలో పర్యటించిన మాజీ మంత్రి బలరాం నాయక్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి9:*



మణుగూరు మండలంలో శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ పర్యటించారు. ఆయన తొలుత మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ప్రజాభవన్‌లో మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో ప్రత్యేకంగా మాట్లాడి రానున్న పార్లంమెట్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆర్థిక సాయం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి9:*

మణుగూరు భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి షణ్ముక్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా చిన్నారి తల్లి దండ్రులకు రూ. 50వేల నగదు అందజేసినట్లు తెలిపారు. ఏరియా అది కారులు ఈసం కృష్ణయ్య, నర్సి రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, వెంకటేశ్వర్లు, సలగల రమేషన, షబీరుద్దీన్, నభీ, మదార్ సాహెబ్, భరోసా కమిటీ సభ్యులు లింగబాబు, అమీన్, ఉపేందర్, వినయ్ పాల్గొన్నారు.

## పగిడేరు ఎంపీటీసీ కుంజా కృష్ణకుమారి మృతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి9:*



మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన మండల సీపీఎం నాయకురాలు, ఎంపీటీసీ కుంజా కృష్ణ కుమారి(51) ఆనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే మండలంలోని సీపీఎం నాయకులతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతి నిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏజే రమేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, నెల్లూరి నాగేశ్వరరావు, కొడిశాల రాములు, దామల్ల లెనీన్ బాబు, సత్రపల్లి సాంబశివరావు, బొల్లం రాజు, నర్సింహారావు, కామిశెట్టి రామారావు, పాయం లక్ష్మయ్య, ఎడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంటలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణం అద్భుతం

*అశ్వాపురం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణం అద్భుతంగా వుందని ప్రవాస భారతీయులు మొండికుంట వాసులు కందిమళ్ళ సత్యనారాయణరెడ్డి జాలె సుధాకర్‌రెడ్డి ప్రశంసించారు.అమెరికాలో స్థిరపడిన వారు శుక్రవారం స్వగ్రామం వచ్చిన సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నిర్మాణం పనులను పరిశీలించారు.మీ(ప్రవాస భారతీయుల)సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆలయనిర్మాణ కమిటి సభ్యులు తెలిపారు.ఆలయ నిర్మాణానికి గతంలోనే సత్యనారాయణరెడ్డి 10లక్షల రూపాయలు, సుధాకర్‌రెడ్డి 5లక్షల రూపాయలు విరాళం అందజేశారు.చాలా యేండ్ల తర్వాత గ్రామంలో అద్భుతమైన ఆలయ నిర్మాణం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమ తోడ్పాటు ఎల్లవేళలా వుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకమిటి సభ్యులు ఎన్నారైలను ఘనంగా సన్మానించారు. మాజీసర్పంచ్ ఆలయనిర్మాణ కమిటి చైర్మన్ మర్రి మల్లారెడ్డి మాజీ ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి ఎడ్ల ప్రతాపరెడ్డి కాసరబాద శ్రీను వసంతరావు పాటి మన్మధరెడ్డి పాటి వెంకటరెడ్డి తోట రాములు వెంగళ బిక్షంరెడ్డి రామాచారి తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి అధికారులు పని చేయాలి

**సిసి రోడ్ల నిర్మాణానికి రూ.1.93 కోట్ల**

**ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరు**

**ఎంపిపి గుమ్మడి గాంధీ**

*పినపాక, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గాంధీ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులు, అధికారులకు చదివి వినిపించారు. తహసీల్దార్ వీరభద్రప్రసాద్ మాట్లాడుతూ మండల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. అదేవిధంగా విద్య, వైద్య, వెలుగు, అటవీశాఖ, ఆర్టీసి తమ శాఖల ప్రగతి నివేదికలు అందజేశారు. పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రెనాల్డ్ మాట్లాడుతూ మండల పరిధిలోని 15 గ్రామ పంచాయతీల్లో 36 సిసిరోడ్లకు సంబంధించి రూ.కోటి 93 లక్షల ఈజిఎస్ నిధులు మంజూరైనట్టు తెలిపారు. అనంతరం ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ పంచాయతీల ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీల్లో వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గతంలో మంజూరైన అభివృద్ధి పనులను వెంటనే కొనసాగించాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తినా అధికారులు పరిష్కరించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ప్రజా సమస్యలను ఎప్పటికపుడు అధికారుల దృష్టికి తీసుకు వచ్చి సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు కాయం శేఖర్, చింతపంటి సత్యం, గొంది శిరోమణి, దొడ్డ తిరుపతమ్మ, ఎంపిడిఓ చంద్రశేఖర్, మిషన్ భగీరథ ఏఈ విజయకృష్ణఫ, పంచాయతీ రాజ్ ఏఈ రెనాల్డ్, ఎంఈఓ వీరస్వామి, ఎపిఎం జ్యోతి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదిలో నూరుశాతం ఫలితాలు సాధించాలి

**డిఈఓ వెంకటేశ్వర చారి**

*పినపాక, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*



పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నూటికి నూరుశాతం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర చారి సూచించారు. మండలంలో శుక్రవారం ఆయన జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మికంగా పర్యంటిచారు. జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆయన పదో తరగతి విద్యార్థులకు సంబంధించి వార్షిక ప్రణాళిక వివరాలను ప్రధనోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులను కలిసి వారి సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి ప్రగతి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వార్షిక ప్రణాళికలో తీసుకోవాల్సి న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి గ్రస్తులతో స్నేహభావంగా మెలగాలి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కస్తూరిభా గాంధీ పాఠశాలలో శుక్రవారం కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.పుల్లారెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ .. మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు కుష్టువ్యాధి నిర్మూలపై అవగాహన కల్పిస్తున్నామని, కుష్టువ్యాధి గ్రస్తులతో స్నేహభావంగా మెలిసి వారిలో ఆత్మస్థైర్యాన్ని కలిగించాలని ఆయన అన్నారు. శరీరంపై రాగి రంగు లేక గోధుమ రంగు మచ్చలు, స్పర్శ లేని మచ్చలు, కాళ్ళు, చేతులు, పాదాలకు తిమ్మిర్లు పట్టడం, చర్మంపై నూనె పోసినట్లు ఉండే మచ్చలు తదితర లక్షణాలు ఉంటే వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి చికిత్సలు పొందాలని, ఈ లక్షణాలు ఉన్న వారికి కుష్టువ్యాధిగా నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని, మందులతో కుష్టువ్యాధిని నివారించవచ్చునని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కుష్టువ్యాధి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన డీఆర్‌డీఏ అధికారి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలో చిన్ననల్లబెల్లి, కొత్తదంతెనం గ్రామపంచాయతీలో పెంచుతున్న నర్సరీలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. నర్సరీలలో కలుపు మొక్కలను తొలగించాలని విత్తనాలు మొలకెత్తని ప్రదేశంలో కొత్త విత్తనాలు పెట్టాలని, ఉదయం, సాయంత్రం సమయాలలో మొక్కలకు నీరు అందించాలని, మొక్కులను సంరక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఈజీఎస్ సిబ్బంది పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు సాధన కమిటీ పోరాటానికి ఎన్డీ మద్దతు



చర్ల ప్రభాతవార్త:
చర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు సాధన కమిటీ చేస్తున్న పోరాటానికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు ముసతి సతీష్ హాజరై సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు కచ్చితంగా ఇవ్వాలని, తద్వారా దళిత సమాజానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరోసాని ఇవ్వాలని, ప్రజల్లో ఉన్న భయాందోళనలను చెరిపి ఆతన్మత్యలను ఆపాలని, దళితులకు ప్రభుత్వంపై విశ్వాసం కల్పించాలని కోరారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, ఈ పోరాటానికి నిరంతరం అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బందు సాధన కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## మారాయిగూడెం జాతర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న మారాయిగూడెం గ్రామంలో వెలసిన శ్రీసమ్మక్క సారలమ్మల జాతర వాల్‌పోస్టర్‌లను రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క శుక్రవారం వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. దేవరబాలలు సోడి శాంతమ్మ, అచ్చమ్మ, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పలువురు కమిటీ సభ్యులు మంత్రిని హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే కోటర్స్ వద్ద కలిసి జాతర ఆహ్వాన పత్రికను ఆమెకు అందించారు. ఈ నెల 27వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు మారాయిగూడెం గ్రామంలో మినీ మేడారంగా పిలువబడుతున్న సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన వాల్‌పోస్టర్‌లను మంత్రి చేతులమీదుగా ఆవిష్కరించారు. జాతరకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహకులు అపక వీర్రాజు, శ్రీను, జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, సలీం, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అడవిరామారం గ్రామానికి చెందిన నూపా రామకృష్ణ (33) అనే యువకుడు గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు నూపా రామకృష్ణ గురువారం మండల పరిధిలోని గౌరవరం గ్రామానికి కర్మలకు అని వెళ్ళి తిరిగి రాత్రి 9 గంటల సమయంలో స్వగ్రామం అడవి రామారానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. బాగా మద్యం సేవించి ఉన్నావు .. రాత్రి సమయంలో వెళ్ళవద్దని బంధువులు వాధించిన మద్యం మత్తులో ద్విచక్రవాహనంపై బయలుదేరి గౌరవరం గ్రామశివారులోని మూలమలుపు వద్ద మోటార్ సైకిల్ వేగాన్ని అదుపు చేయలేక కిందపడ్డాడు. దీంతో అతని తలకు తీవ్రగాయాలై పక్కనే ఉన్న పొలంలో ఉన్న నీటి కాల్వలో పడిపోయాడు. శుక్రవారం ఉదయం పొలానికి వచ్చిన గౌరవరం గ్రామస్తులు నూపా రామకృష్ణ మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడు భార్య లక్ష్మి ఫిర్యాదుపై దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం హర్షనీయం

భద్రాచలంటౌన్,ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:



భారతదేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో ఉండగా భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ ముద్దు బిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో గౌరవించడం హర్షనీయమని భద్రాచలం పట్టణ ప్రముఖ స్వచ్ఛంద సేవా సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక జిల్లాకు పీవీ నరసింహారావు పేరు పెడితే మరింత బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

మల్హార్‌రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త
మండలకేంద్రమైన తాడిచర్ల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు, జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డితో కలిసి మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు మంజూరైన 34కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..ఆడబిడ్డల వివాహనికి ప్రభుత్వం అదిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన వారంతా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాస్, లబ్దిదారులు పాల్గొన్నారు.




## సీపీఐఎంఎల్ ఐక్య మహాసభల వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ



ఇల్లందు,రూరల్,ఫిబ్రవరి, ప్రబాతవార్త9:
పీసీసీ-సీపీఐఎంఎల్,సీపీఐఎంఎల్-ఆర్ఐ,సీపీఐఎంఎల్-ప్రజాపంథలకు ఐక్యంగా మార్చి 3,4,5 తేదిల్లో ఖమ్మం జిల్లాలో నిర్వహించే బహిరంగ సభకుసంబంధించిన వాల్ పోస్టర్స్‌ను శుక్రవారం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ విజ్ఞన కేంద్రలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగ మాజీ ఎమ్మెల్యే గుమ్మడినర్సయ్య మాట్లాడుతూ,గత చరిత్రలో కమ్యూనిస్టులు చీలిపోవటమే చూసామన్నారు.దీనికి భిన్నంగ నేడు కమ్యూనిస్టులు ఏకం కావటం భవిష్యత్ తరాలకు శుభ సుచకమన్నారు.ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు దోహదం చేస్తాయన్నారు.దీని దృష్ట్యా కమ్యూనిస్టు నాయకులు,కార్యక్తలు,అభిమానులు ఈసమావేశాలను విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు మాచర్ల సత్యం,యాకుబ్ షావళి,పాయం వెంకన్న,మహేష్,గురునాథం,సంపత్.నందు తదితరులు పాల్గొన్నారు.

## జనక్ ప్రసాద్‌ను కలిసిన గోచికొండ

ఇల్లందు,అర్బన్,ఫిభ్రవరి, ప్రబాతవార్త9:



కొత్తగూడెం రిజీయన్‌లో జరిగిన ఐఎన్‌టీయూసీ సమావేశానికి హాజరైన జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్‌ను ఐఎన్‌టీయుసి సీనియర్ నాయకుడుగోచికొండ సత్యనారయణ మర్యాదపూర్వకం కలిసి అయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగ సింగరేణి వ్యాపితంగ ఆరు ఏరియాలో ఐఎన్‌టటీయుసీగెలుపు కోసం నాయకులుకు,కార్మికులకు దిశనిర్ధేశం చేసి గెలుపుకోసం చేసి కృషి నందకు అయనకు అభినందనలు తెలిపారు.కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు.

## సింగరేణి రక్షణ కోసం సహకరించండని ఎస్పీని కోరిన జీఎం

ఇల్లందు,అర్బన్ ,ఫిబ్రవరి, ప్రబాతవార్త9:



సింగరేణి ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి కోసం పోలీసుశాఖ సహకారం అవసరమని దీని దృష్ట్యా పోలీసుశాఖ సంస్థకు అండగా ఉండాలని ఇల్లందు ఏరియా జీఎం జాన్ఆనంద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కోరారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో అయనను మర్యాదపూర్వకంగ కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగ అయనమాట్లాడుతూ, ఈ నెల 15 కోయ్యగూడెం నందు నిర్వహించే ప్రజా అభిప్రాయ సేకరణ సభ వివరాలను ఎస్పీకి వివరించారు. ఈ కార్యాక్రమంలో అధికారులు మల్లయ్య,అంజిరెడ్డి,కమ్యూనికేషన్ కోర్డినేటర్ కిషోర్ పాల్గొన్నారు.

## ఘనంగా పీఆర్‌టీయు ఆవిర్భావ వేడుకలు

ఇల్లందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రబాతవార్త9:



జేకే సింగరేణి హైస్కూల్ నందు పీఆర్‌టీయు 53వ ఆవిర్భావ వేడకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు పీఆర్‌టీయు ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేసే తీరును కోనియాడారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లుతెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టటీయు బాధ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేటలో ఎమ్మెల్సీ అభ్యర్థి జడ్సన్ ప్రచారం

అశ్వారావుపేట రూరల్/అర్బన్, ప్రభాతవార్త: ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ స్థానానికి గాను పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ శుక్రవారం అశ్వారావుపేటలో ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు పలువురు ఉద్యోగులను, వైద్యులను, పట్టభద్రులను కలుసుకున్న ఆయన ప్రశ్నించే గొంతుకను బలపర్చాలని కోరారు. ముందుగా ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి తాను ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని అన్నారు. కాళేశ్వరం పేరుతో దోచుకుందని, కేవలం



కమీషన్‌ల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కసం కక్కుర్తి పడి ఎన్నో అక్రమాలకు పాల్పడుందని అన్నారు. గత 15 ఏళ్ళుగా తాను ప్రజా సమస్యలపై పోరాడటం జరిగిందని ప్రజల గొంతుకగా నాటి నుండి నేటి వరకూ పోరాడుతున్నానని అన్నారు. ఈ నేపథ్యంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాపై అనేక అక్రమ కేసులు బనాయించిందని వాటికి భయపడకుండా తాను ఉద్యమించినట్లు తెలిపారు. తాను విద్యార్థి దశ నాయకునిగా ప్రజా సేవలో ఉంటూ సామాజిక



న్యాయం కోసం ప్రజా సమస్యల పట్ల నాటి నుండి ప్రశ్నించే గొంతుకగా పోరాటం చేస్తున్నానని అన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాని ప్రశ్నించే గొంతుకైన నన్ను వచ్చే ఎన్నికల్లో బలపర్చాలని కోరారు. అనంతరం పట్టణంలోని పలు పాఠశాలలను, వైద్యశాలలను, ఉద్యోగులను కలుసుకొని ప్రచారం జరిపారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే వేటు తప్పదు

**-కాటారం తాసీల్దార్**

**ఆర్.నాగరాజు**

**-మానేరు ఇసుక తీరంను**

**పరిశీలించిన తాసీల్దార్**

**-ఇసుక అక్రమ రవాణాకు**

**ట్రెంచ్‌ల ఏర్పాటే నివారణ మార్గం**

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: మండలంలో ఇసుక అక్రమ రవాణా చేసే చర్యలు తప్పవని కాటారన తాసీల్దార్ నాగరాజు హెచ్చరించారు. మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న విషయం తెలిసిన నేపథ్యంలో సిబ్బందితో కలిసి మండలంలోని విలాసాగర్‌లో గల మానేరు నది తీరంలోగల ఇసుక ప్రాంతాలను క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించారు. దీంతో ఇసుక అక్రమ రవాణా సాగుతున్నటుకల దృష్టికి వచ్చినట్లు తాసీల్దార్ తెలిపారు. రోజుకు వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని దీంతో భూగర్భ జల వనరులు



అడుగంటిపోతున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండలంలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటించిన నేపథ్యంలో ఓదంపతులు మాపోలాలు ఇసుక రవాణా మూలంగా దెబ్బతింటున్నాయని ప్రజాక్షేత్రంలో మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన ధాఖలాలు ఉన్నాయి. అయినను కూడా అందరూ ముసుగు కప్పి యధేచ్ఛగా ఇసుక రవాణా కొనసాగించడం పట్ల జనం జుగుప్స వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో ఇలాంటి అక్రమ దందాలు కొనసాగడం కొసమెరుపు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అక్రమ ఇసుక దందాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అయినను కూడా శుక్రవారం బాహటంగా హుందాతనంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా కొనసాగింది. దీంతో సదరు తాసీల్దార్ హుటాహుటిన మానేరు ఇసుక తీరంకు సిబ్బందితో చేరుకొని నిలువరించే ప్రయత్నం చేశారు. కానీ అర్ధరాత్రి వేళల్లో సుమారు 10లారీలల్లో ఇసుక అక్రమ రవాణా మానేరులో మిషనరీలతో సాగుతుందని స్థానిక ప్రజలు చెప్పకనే చెబుతున్నారు. ఇంతా యధేచ్ఛగా రవాణా సాగుతుంటే అధికారులకు మామూళ్ల ఇస్తూ అందినకాడికి సోమ్మును దండుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఏదిఏమైనా కానీ ప్రకృతి సహజ వనరులైన ఇసుకను అక్రమంగా హరించుకొని పోతుంటే మిన్నకుండాల్సి న అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకోకుండా గమ్మున ఉండడంపై అనేక ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టకపోతే ఇసుక నియంత్రణకు అడ్డుఅదుపు లేకుండా పోతుందని పలువురు తెలుపకనే తెలుపుతున్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

**-అర్హులైన అబ్దిదారుల వివరాల సేకరణ**



కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకాధికారి, కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ధన్వాడ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సేకరించారు. అందుకు సంబంధించిన వారి నుండి వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రత్యేక పారిశుద్దన కార్యక్రమాల్లో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించి, పారిశుద్దన య నిర్వహణపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బీరెల్లి కరుణాకర్, ఈర్నాల ఉమాదేవి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: కాటారన వైటీసీ కేంద్రంలో గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉచిత శిక్షణ ఉపాధి లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ సహకారంతో వివిధ రంగాలతో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కాటారం వైటీసీ ఇంచార్జ్ బొద్దు రాజబాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ అనంతరం రూ.10,000ల నుండి 15,000ల వరకు జీతంతో ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు శిక్షణలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ విజ్ఞానం, పర్సనాలిటీ డెవలప్మెంట్ మొదలగున స్కిల్స్, వారేహౌజ్ అసోసియేట్స్, నెట్‌వర్క్ టెక్నీషియన్ మొదలగు కోర్సులను నేర్పించడం జరుగుతుందని తెలిపారు. 2నెలల శిక్షనలో భాగంగా రెండు జతల మట్టలు, ఓ ఉచిత భోజనం, వసతి పుస్తకాలు అందించనున్నట్లు లైఫ్ ఫౌండేషన్ ప్రాజెక్టు యేనేజర్ శివ, కాటారన వైటీసీ ఇంచార్జ్ బొద్దు రాజబాబు తెలిపారు. పూర్తి వివరాలకు 9949614348, 9704350634 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## కొనసాగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

మహాముత్తారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: ప్రత్యేక పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మహాముత్తారం నుండి కోణంపేట వరకు గల రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను డోజర్‌తో తొలగించినట్లు పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వర రావు తెలిపారు. ఈసందర్భంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను చెత్తా చెదారన్ని తొలగింపజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.




## డిపూటి సిఎం భట్టి క్యాలెండర్ ఆవిష్కరణ



దమ్మపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: మండల పరిధిలోని సరోజినీపురంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు బట్టివిక్రమార్క- నందిని దంపతుల చిత్రాలతో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురికి క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి విక్రమార్క ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సామేలు, మద్దిశెట్టి సత్యప్రసాద్, చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పివికి భారతరత్న పట్ల హర్షం

దమ్మపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: భారత మాజీ ప్రధాని తెలంగాణ ముద్దుబిడ్డ పివి నర్సింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న దక్కడం పట్ల అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ పివికి భారతరత్న రావడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పివికి భారతరత్న ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన డిమాండ్‌ను గౌరవించి పివికి భారతరత్న ఇవ్వడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి, భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేసిన కెసిఆర్‌కు ఈ సందర్భంగా మెచ్చా ధన్యవాదాలు తెలిపారు.



## 11న 2024 గురుకుల సెట్ పరీక్ష

దమ్మపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త: తెలంగాణ గిరిజన గురుకులం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విజిసిఇటి గురుకులం సెట్ 2024 పరీక్షను ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ బి జానునాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 11గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకూ ఈ పరీక్ష జరుగుతుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9.30గంటల లోపు రిపోర్ట్ చేయాలని తెలిపారు. అదే విదంగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమతో పాటు హాల్‌టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, బాల్ పాయింట్ పెన్, ఆధార్ కార్డు తప్పని సరిగా తెచ్చుకోవాలని వివరాలకు 9490957275 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



కాటారం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: కాటారం మండలకేంద్రంలో శుక్రవారం సాయంత్రం మంథని రోడ్డు వైపున కాటారం సిఐ ఈ.నాగర్జున రావు నేతృత్వంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌తో కలిసి రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహన డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు వాహన నిబంధనలు పాటించాలని సూచించారు. ఆదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వారు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల రాకపోకలు కొనసాగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీల్లో స్థానిక పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె, గ్రామీణబందును జయప్రదం చేయండి...



**కారేపల్లి,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**
పవన్‌కుమార్ అని ఈ నెల 16వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మె, గ్రామీణబంద్ కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఏఐటీ యుసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు శుక్రవారం పిలుపు నిచ్చారు. పీఏ కార్యాలయంలో గాదె లక్ష్మీనారాయణతో కలిసి మాట్లాడుతూ.... కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారానికికొచ్చి 10సంవత్సరాలు పూర్తి అయిన రైతాంగ, కార్మికవర్గ, ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుందని, అచ్చాదిన్ అయేగా, విశ్వగురు, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమీ ఒరగలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని, రూ. 15లోలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు ఇప్పుడు రామాలయ ప్రారంభోత్సవం, అక్షింతల పంపిణీ కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియయర్ నాయకులు చెరుకూరి నర్సయ్య, సీపీఐ కారేపల్లి మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, చింతల హన్మతు, వాంకుడోతు కౌల్య, ఇస్లావత్ బాహుసింగ్, నూకల వీరయ్య, ముసుకుల కనకంరాజ్, అడ్డగుడ రమేష్, తుర్క మల్లేష్, కొండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతా సభలు విజయవంతం చేయాలి



**కారేపల్లి,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**
3 విప్లవ కమ్యూనిస్టు పార్టీల విలీనమై సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా ఏర్పడుతున్న సందర్భంగా 2024మార్చి 3,4,5వ తేదీలలో ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్ శుక్రవారం పిలుపునిచ్చారు. స్థానిక సింగరేణి మండల కేంద్రంలో మార్చి 3,4,5వ తేదీలలో ఖమ్మంలో జరగబోయే సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ మహాసభలను వాల్ పోస్టర్లలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత విప్లవోద్యమం అనేక ఒడిదుకులను ఎదుర్కొంటున్నదన్నారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్ళను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆ కృషి కొనసాగింపే 3పార్టీల ఐక్యత అని అన్నారు. 14రాష్ట్రాలలో, వివిధ స్థాయిలలో పనిచేసే 3 పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బి జెఎన్ఆర్ కాలేజీ నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు వేలాది మందితో భారీ ర్యాలీ, అనంతరం ఏ పెవిలియన్ గ్రౌండ్‌లో బహిరంగ సభ, మార్చి 4,5వ తేదీలలో భక్తరామ కళాక్షేత్రంలో 500ల మంది ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సహాయ కార్యదర్శి ఎన్వీ రాకేష్, డివిజన్ నాయకులు గుగులోతు తేజనాయక్, వడ్డే వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, తాటి పాపారావు, కోయిల శ్రీను, రావుల నాగేశ్వరరావు, బాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం నూతనభవనం ప్రారంభం

**అశ్వాపురం,ఫిబ్రవరి09,ప్రభాతవార్త.**
గత 13యేండ్లుగా అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం స్వంత భవనాన్ని నిర్మించుకొని శుక్రవారం వృద్ధులతో ప్రారంభోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు షెహనాజ్ బేగం మహరాజ్ మాట్లాడుతూ నూతన భవన నిర్మాణ సమయంలో పాదయాత్రలో భాగంగా మండలానికి విచ్చేసిన రేవంత్‌రెడ్డి అడిగిందే తడువుగా బోర్ వేయించి మోటార్ సమకూర్చారని కృతజ్ఞతలు తెలిపారు. కన్నవారే పట్టించుకోని వృద్ధులను అక్కున చేర్చుకొని సేవే లక్ష్యంగా పనిచేస్తున్న షెహనాజ్ బేగం మహరాజ్ దంపతులను ప్రారంభోత్సవానికి హాజరైన ప్రముఖులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు సెక్రటరీ మీరాహుస్సేన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కే ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌లకు ఘన సన్మానం

## ప్రజల సహకారం వల్లే సాధ్యమన్న ప్రజా ప్రతినిధులు





**కరకగూడెం,ప్రభాతవార్త:**
ఐదేళ్లుగా గ్రామస్థాయిలో ప్రజలకు సేవలందించిన సర్పంచులు, ఉపసర్పంచులను కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని భట్టుపల్లి రైతువేదికలో సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యదర్శులు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్లతో ఎంపీపీ రేగా కాళిక ఆద్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సర్పంచులను ఘనంగా సన్మానించారు.
అనంతరం ఆమె మాట్లాడుతూ..గ్రామానికి సర్పంచు ప్రథమ పౌరుడని భారత దేశానికి ప్రథమ పౌరుడు రాష్ట్రపతి అయితే, గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచు అని కొనియాడారు. ఐదు సంవత్సరాలుగా గ్రామాల్లో తమ సాయశక్తులా శక్తివంచనా లేకుండా పనిచేసి ప్రజా సేవకు అంకితమైన సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయితీలు అభివృద్ధిలో నడిపెందుకు తమవంతు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ..ఐదేళ్లుగా ప్రజల కుసేవ చేశామన్నారు. అయినా చేసింది కొంతే చేయాల్సింది చాలా ఉందన్నారు. గ్రామాభివృద్ధికి తమకు సహకరించినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపివో కుమార్, కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు..

## చిన్నారులను ఆశీర్వదించిన నాయకులు

**కొణిజర్ల, ఫిబ్రవరి09,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాత కాచారం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకుడు కనగంటి రావు, రజితల కుమార్తెలు దివ్య, కీర్తిల పుష్పాలంకరణ ఓణీల వేడుకకు నాయకులు హాజరై చిరంజీవులను దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ' కోసూరి శ్రీనివాసరావు, తాతా సుధాకర్‌రావు, చెరుకుమల్లి రవి, రంగు సత్యం, నాయకులు, బంధువులు, పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నేత గౌసుద్దీన్ చేయూత



**కారేపలి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజా మొహీనుద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆర్థిక స్థోమత సరిగా లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శ/క్రవారం బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులతో పాటు 50కేజీల బియ్యం, కొంత ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ.... కుటుంబానికి టీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, సద్దాం హుస్సేన్, అబ్దుల్ వహిద్, ఫిరోజ్, మున్వార్ పాషా, పీలిక సారయ్య, మాసిన్, ముస్తాక్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలో స్లాట్ బుకింగ్ సమయం పెంచాలని దివ్యాంగులు ధర్నా



**కారేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**
వైరా నియోజకవర్గ పరిధిలోని కారేపల్లిలో శనివారం దివ్యాంగులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు పొందుటకు మీ సేవా కేంద్రంలో స్లాట్ బుకింగ్ సమయాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగులు దానికి విడి సంఘీభావం తెలిపిన నినాధాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. సదరం సర్టిఫికెట్ కోసం ముందస్తు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు వెబ్‌సైట్ ఓపెన్ అవుతుందని తెలియడంతో ఉదయాన్నే అనేక మంది మీసేవా కేంద్రాలకు తరలివచ్చారు. కొద్ది నిమిషాల్లోనే స్లాట్ బుకింగ్ క్లోజ్ అయ్యింది. దీంతో దివ్యాంగులు తీవ్ర అసహానికి గురి అయ్యారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ సమయం పెంచడంతో పాటు కారేపల్లిలోనే సదరన్ క్యాంప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా న్విహించారు. దివ్యాంగులకు మద్దతుగా సీపీఎం, న్యూడెమోక్రసీ నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు, కె నరేంద్ర, వై ప్రకాష్‌లు మద్దతు తెలిపారు.

## పీవీకి భారత రత్న ఇవ్వడం పట్ల హర్షం

**కారేపల్లి,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**



ఆర్థిక రంగ పితామహుడు, తెలంగాణ బిడ్డ మాజీ ప్రధాని శ్రీ పీవీ నర్సింహారావుకి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర సన్మానం భారతరత్నను ప్రకటించడం పట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సీనియర్ నాయకులు సురేందర్, మనియార్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాజీవ్ హత్య అనంతరం నాయకత్వం లేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అందరికీ పీవీ ఆమోదయోగ్యంగా కనిపించారన్నారు. దేశాన్ని 5ఏళ్ళ పాలించిన తొలి గాంధీయేతర కుటుంబ వ్యక్తి అని మైనార్టీలోనూ సమర్థంగా ప్రభుత్వాన్ని నడిపి అపర చాణక్యుడు అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో ఉన్న వ్యక్తులను పీవీ స్ఫూర్తిదాయకమని, వారికి భారతరత్న ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ శుక్రవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఎంఈఓకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలల కాలంగా మెనూ బిల్లులు, రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, అలాగే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఎస్ఐపిఎఫ్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నాయకులు మంకెన కృష్ణ, సిపిఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు టి. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ప్రకాష్‌రావు, సీనియర్ నాయకురాలు వెంకటమ్మ, నక్షత్రం, భాగ్యవతి, మరియమ్మ, పద్మ, కనకమ్మ,సత్యవతి, ప్రమీల పాల్గొన్నారు.

## గృహ జ్యోతి లబ్దిదారుల ఎంపికను పకడ్బంధీగా నిర్వహించాలి

**- ట్రాన్స్‌కో ప్రాజెక్ట్ జీఎం, విజిలెన్స్ అధికారి జి. నాగ ప్రసాద్**



*తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి లబ్దిదారుల ఎంపికను పకట్బంధీగా నిర్వహించాలని ట్రాన్స్‌కో ప్రాజెక్ట్ జీఎం, విజిలెన్స్ అధికారి జి. నాగ ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం బిల్లుపాడు, తల్లాడ, ముద్దునూరు గ్రామాల్లో గృహ జ్యోతి సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం సిబ్బందికి సూచనలు అందజేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సర్వే నిర్వహించాలని, ప్రతి లబ్దిదారుని నుండి ఆధార్‌కార్డు, రేషన్ కార్డుల వివరాలను సేకరించి, నివేదిక సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిఇఇ యం. వెంకటేశ్వర్లు, కనస్ట్రక్షన్స్ డిఇఇ హీరాలాల్, కనస్ట్రక్షన్స్ ఏడిఇ సత్యనారాయణ, తల్లాడ ఏడీఈ ఎస్‌కె. ఖాదర్‌బాబు, ట్రాన్స్‌కో ఏఈ రాజేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం...

*ముదిగొండ,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల తీవ్ర నిర్లక్షంగా ఉండటంతో విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతున్నదని ఈ పరిరక్షణ ఉద్యమంలో ఉపాధ్యాయులు ఉద్యోగులు మేధావులు ఆలోచించాలని ఈ సందర్భంగా జరిగే ఉద్యమాలలో ఘోస్టులో చర్చా వేధికలలో పాల్గొనాలని అందులో భాగంగా ఈ నెల 11,12వ తేదీలలో ఖమ్మం నయాబజార్ స్కూల్ గ్రౌండ్‌లో టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జరుపుకొనుచున్నది. ఈ మహాసభలకు రాష్ట్ర మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క తదితరులు హాజరగుచున్నారు. విద్యారంగంలో నిష్ణాతులైన ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ బుర్ర రమేష్ తదితరులు హాజరవుతున్న ఈ సదస్సుకు ముదిగొండ మండలంలోని ఉపాధ్యాయులంతా పాల్గొనాలని టీపీటీఎఫ్ రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు చెల్లి బాబురావు, సాధినేని పూర్ణచంద్రరావు, తాళ్లూరి వేణు, మండల నాయకులు యు వెంకటేశ్వర్లు తదితరులు మండలంలోని పాఠశాలలు, కళాశాలలు సందర్శించి ప్రచారం నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిల్ వాసిరెడ్డి, శ్రీనివాస్‌ల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి అధ్యాపకులంతా మహాసభలకు పాల్గొనాలని తెలిపారు. ముదిగొండ ఉన్నత పాఠశాల గోకినపల్లి తదితర పాఠశాలలో సందర్శించి మహాసభల విజయవంతం కోసం ప్రచార నిర్వహించారు.

## మాజీ సర్పంచ్‌లకు మాజీ ఎమ్మెల్యే సండ్ర సన్మానం



*కల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

కల్లూరు మండలంలో పదవీ విరమణ పొందిన గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్‌లను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గ్రామంలో ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి బిజేపిలో చేరికలు



*కల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

నాయకులు అంకిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు బిజేపిలో చేరారు. నరేందర్‌రెడ్డి పనితీరుకు ఆకర్షితులై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కల్లూరు మండలానికి చెందిన పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో నుంచి పలువురు బీజేపిలో చేరారు.

## గృహ జ్యోతి లబ్దిదారులను పరిశీలించిన విద్యుత్‌శాఖ అధికారులు



*కల్లూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పథకమును విద్యుత్ శాఖ ఏడీఈ యాదగిరి గురువారం పరిశీలించారు. కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం, కల్లూరు, చెన్నూరు, చిన్నకోరుకొండి గ్రామాలలో గృహ జ్యోతి ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ వివరాలు పొందుపరిచిన జాబితాను, దానిలో ఆధార్, రేషన్ ప్రజాపాలన రశీదు, సెల్ నెంబర్లను పొందుపరుస్తూ ప్రజల నుంచి సమాచారాన్ని తీసుకుంటున్నారు. ఈ సర్వేను డివిజనల్ అధికారితో పాటు మండల స్థాయి అధికారులు గణేష్, తిరుపతయ్య, మండల, విద్యుత్‌శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఇంటింటికి వెళ్ళి పరిశీలిస్తున్నారు. కల్లూరు మండలంలో 18523 మంది లబ్దిదారులున్నారని, వారందరి ఇళ్ళకు వెళ్ళి సంబంధిత శాఖ అధికారులతో పాటు విద్యుత్ సిబ్బంది ప్రతి వినియోగదారుని పూర్తి సమాచారాన్ని సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు.



# సత్తుపల్లి వార్త

## 16న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె




*పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటియూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు పిలుపునిచ్చారు. హమాలి యూనియన్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డి లక్ష్మయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ కేంద్ర బిజేపి కార్పోరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలపై ఫిబ్రవరి 16 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను, గ్రామీణ భారత బంద్‌ను విజయవంతం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు వత్తాసు పలుకుతూ రాయితీలు ప్రకటిస్తుందని, భారత రాజ్యాంగాన్ని అందులో పొందుపరిచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ, హిందూ రాజ్యస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందు తీసుకువెళుతుందని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి చావులు ఈ పాలకులకు పట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజేపి ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు మిద్దే స్వామి, గుజ్జా వెంకటేశ్వర్లు, భూక్య రాములు, అన్నపురెడ్డి రాములు, సిఐటియూ ఖమ్మం జిల్లా కమిటి సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, గుడిమెట్ల బాబు, కంటే సత్యం, తడికమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి నూతన చైర్మన్‌గా చీకటి నరసింహారావు

*పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*



నీలాద్రీశ్వర ఆలయ కమిటి చైర్మన్‌గా చీకటి చిన్న నరసింహారావు ఎన్నికయ్యారు. శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిధిగా హాజరైన సమావేశంలో చీకటి చిన్న నరసింహారావు పేరును ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, పంది వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావులతో పాటు పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## చలో నల్గొండ పోస్టర్‌ను ఆవిష్కరించిన సండ్ర



*పెనుబల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

కేఆర్ఎంబికి కృష్ణా నది ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన చలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చలో నల్గొండ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల నాయకత్వంతో సండ్ర వెంకట వీరయ్య సమీక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో కృష్ణానది పరివాహక ప్రాంతానికి జరగనున్న నష్టంపై ప్రజలకు వివరించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు ఆవిర్బావ దినోత్సవంలో స్వీట్లు పంపిణీ



కామేపల్లి,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :
పీఆర్టీయు ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం గోవింద్రాల కాంప్లెక్స్ సమావేశంలో పీఆర్టీయు మండల కమిటీ శుక్రవారం ఉపాధ్యాయులకు స్వీట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పీఆర్టీయు ఇవిర్భవించి 53సంవత్సరాలు అయిందని ఈ సుదీర్ఘ సమయంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ప్రభుత్వాలతో సమన్వయం చేసుకొని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో సమర్ధవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్టీయు అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడు ఎం మురళీధర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్ నాగిరెడ్డి, నాయకులు టి వెంకన్న, టి పవన్, హన్మంతరావు, శశికళాధర్, సునీత, లలితకుమారి పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రోడ్డుకు మరమ్మత్తులు



కామేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :
ఖమ్మం, ఇల్లందు ప్రధాన రహదారి మార్గంలో మరమ్మత్తులకు ఆర్ అండ్ బి అధికారులు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కామేపల్లి మండలం ముగ్గిగూడెం వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూర్తిగా తొలగించి తిరిగి కొత్త బీటీ రోడ్డు ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ఏర్పడిన రోడ్డుపై గుంతలతో జరిగిన ప్రమాదాలతో చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టడం పట్ల వాహనదారులు, ప్రజలు, ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సుశీల భాయ్

కామేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీ ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా పుట్టగంటి శ్రీనివాస్ చౌహాన్ నాయక్, దారావత్ గణేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా, బానోత్ శంకర్‌నాయక్, పరశురాం నాయక్, జలంధర్ నాయక్, చక్రవర్తి నాయక్‌లు పాల్గొని జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం ప్రవేశపడుతున్న పథకాల గిరిజనాన్ని బిడ్డలకు సకాలంలో అందేలా అందించే విధంగా ఎల్‌హెచ్‌పిఎస్ సంఘం సభ్యులు కృషి చేయాలని సంఘం సభ్యులకు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు సరైన న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులకు సరైన న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను ఏకం చేసుకుని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి గిరిజనులను న్యాయం జరిగే వరకు లంబాడి హక్కుల పోరాట సమితి ఉద్యమిస్తుందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని, సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలని, సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలు జరుపుకోవడానికి ఒక్కొక్క జిల్లాకు రూ. 5కోట్లు కేటాయించాలని, 2కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వంలో లంబాడీలకు మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా విభాగంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా 2వ సారి ఎన్నిక చేసినందుకు నియమించినందుకు లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ, రాష్ట్ర, జిల్లాల, మండలాల కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## గొర్రెల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న యాదవ కులస్తులు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



గొర్రెల పథకం కోసం డిడిలు కట్టినా నేటి వరకు తమకు న్యాయం జరగలేదని శుక్రవారం నేలకొండపల్లి నందు యాదవ కులస్తులు గొర్రెల ముందు తమ నిరసనను వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పథకం కోసం రూ.43వేలు డిడిలు కట్టామని ఇంత వరకు రాలేదని వారు చెప్పారు. అలాగే, రెండవ విడత గొర్రెల పథకం కోసం సుమారు 844 మంది డిడిలు కట్టామని దాదాపు 18 నెలలు కావస్తున్నా ప్రభుత్వం డిడిలు తిరిగి ఇవ్వలేదని వారు ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యాదవ కులస్తుల సంఘం అధ్యక్షుడు మెట్టెల నాగేశ్వరరావు, నాయకులు కూరాకుల నాగేశ్వరరావు, మేకల ప్రసాదు, మేకల కోదండ, రాములు, మల్లయ్య, మేకల నాగేశ్వరరావు, గొలుసు రవి, జంగిలయ్య, మేకల పార్వతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 16న జరిగే సమ్మెను విజయవంతం చేయండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:
ఈ నెల 16వ తేదీన అఖిలపక్ష రాజకీయ పార్టీలు, వివిధ కార్మిక సంఘాలు జరుపనున్న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వ ప్రధాన మంత్రి నరేంద్రమోడి అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానలకు నిరసనగా జరిగే ఈ సమ్మెలో కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మేకల ప్రసాదు, చిలకల వెంకటేశ్వర్లు, శ్రీను, పల్లపు శ్రీను, నర్సింహారావు, లక్ష్మణ్, రాము, రత్నం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## టేకులతండా పాఠశాల ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయం

కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను కామేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైలా గురువారం సందర్శించారు. విద్యార్థినీ విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను, ఆరోగ్యం, పరిశుభ్రతను అడిగితెలుసుకున్నారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. పాఠశాల ఆవరణం ఆహ్లాదకరంగా పచ్చని వాతావరణంలో ఉండటంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా విద్యార్థుల నోటు పుస్తకాలను, డ్రాయింగ్ బొమ్మలను, టెబుల్స్ విద్యార్థులను కూడా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు మాలోతు రాజానాయక్, ఉపాధ్యాయులు సపవట్ కిషన్ నాయక్, అంగన్వాడీ టీచర్‌లు భారతి, కౌసల్య, దేవి, ప్రమీల, సీఆర్పీ మోహన్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీ విద్యార్థుల గ్రాండ్ టెస్ట్ పరిశీలన

కామేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :



జిల్లా విద్యాధికారి సోమశేఖర్‌శర్మ శుక్రవారం కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న గ్రాండ్ టెస్టులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఉదయం 8గంటల నుండి వెనుకబడి ఉన్న పిల్లల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. 8వ తరగతి చదువుతున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను చదివించి పలు సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఏ శైలా, ఉపాధ్యాయులు జి శ్రీకాంత్, ఎస్ సీతారాం రెడ్డి, ఎల్ బాలాజీ, సీఆర్పీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## బిజేపి ప్రభుత్వ పథకాలను ప్రచారం చెయ్యండి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.వలీవుద్దీన్ పిలుపు నిచ్చారు. బిజేపి పార్టీ గావ్ ఛలో, భస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గువ్వలగూడెం గ్రామంలో ప్రభుత్వ పథకాల ప్రచారంను ఆయన విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గడప గడపకు ఆయన వెళ్ళి బిజేపి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి చెప్పారు. అంతేకాక, గ్రామంలో ఆయన పల్లె పల్లె నిద్ర చేసారు.

## కేవిపిఎస్ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:
ఈ నెల 10,11 తేదీలలో ఖమ్మంలో జరుగనున్న కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర నాయకుడు పొపెట్ల సత్యనారాయణ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు కేవిపిఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశాలలో పలు సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల నాయకులు బొడ్డు బాబూరావు, పొట్టపింజర స్టాలిన్, కూరపాటి ప్రసాదు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:
కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ వెల్లడించారు. బిజేపి పార్టీ చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గల 231, 232, 246 బూత్‌ల పరిధిలో ఆయన పర్యటించి కేంద్ర బిజేపి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి చైతన్య పర్చారు. చెన్నారం గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజేపి నాయకులు పసుపులేటి వెంకట్, కొక్కిరేణి ఇందిర, గురిజాల వీరబాబు పాల్గొన్నారు.

## రక్త నమూనాల సేకరణ

కామేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త !
సీఎస్సీ హెల్త్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక శాఖ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం సీఎస్సీ హెల్త్ కేర్ క్యాంప ద్వారా కార్మిక శాఖ ద్వారా గుర్తింపు పొందిన భవన నిర్మాణ కాఖ్మకుల రక్తం, మూత్ర నమూనాలను సేకరించి 56రకాల సమస్యలపై టెస్టింగ్ చేసి రిపోర్టులు అందజేస్తారు. రూ. వేలు ఖర్చు అయ్యే రిపోర్ట్స్ ఉచితంగా ఇచ్చే కార్యక్రమం సీఎస్ హెల్త్ కేర్ నిర్వహిస్తుంది. డా॥ జి సాయికిరణ్, క్యాంపు కో ఆర్డినేటర్ సీహెచ్ అశోక్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మహాలక్ష్మీ పథకం దరఖాస్తుల విచారణ ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 – ప్రభాతవార్త:** మహాలక్ష్మీ పథకం దరఖాస్తులు విచారణ ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో దరఖాస్తులు విచారణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందజేసిన దరఖాస్తుల్లో గ్యాస్ నంబర్ నమోదులో తప్పిదాలను సవరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే బృందాలను నియమించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మీ పథకం కింద రూ.500కే ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ అందించనున్న నేపథ్యంలో ప్రజా పాలన దరఖాస్తుల విచారణ జరుగుతున్నట్లు చెప్పారు. దరఖాస్తులు విచారణ, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ నెల 10 వరకు విచారణ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి నాలుగు టీములు, అలాగే మున్సిపల్ వార్డుకు ఇద్దరిని నియమించి ఆన్‌లైన్ చేసేందుకు లాగిన్స్ ఇచ్చినట్లు చెప్పారు. విచారణకు వచ్చే టీములకు ప్రజలు గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుని నంబర్, రేషన్ కార్డు నంబర్ లాంటి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేసేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి అర్జున్, మున్సిపల్ కమిషనర్ రఘు, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, ఈడీఎం విజయసారధి, కౌన్సిలర్ జమలయ్య పాల్గొన్నారు.







## ముస్తాబవుతున్న పోలీస్ శిక్షణాకేంద్రం

**త్వరలో ప్రారంభానికి సిద్ధం**

**కమిషనర్ సునీల్‌దత్**

**క్రైమ్ ఖమ్మం, ప్రభాతవార్త ఫిబ్రవరి 09:** తెలంగాణ పోలీస్ నియామకమండలి ద్వారా ఎంపికైన పోలీస్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఇవ్వడానికి ముస్తాబవుతున్న కేంద్రం త్వరలో ప్రారంభానికి సిద్ధం చేస్తున్నారు. ఖమ్మం నగరంలో సిటీ పోలీస్ ట్రెయినింగ్ సెంటర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ సందర్శించి పరిశీలించారు. స్టైపండరీ క్యాడెట్ ట్రెయినింగ్ సివిల్ పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు ఈ శిక్షణ కోసం రానున్నారు. వీరందరికీ మౌలిక సదుపాయా లతో



పాటు శిక్షణా తరగతుల నిర్వహణకు అధికారులు కసరత్తు పూర్తిచేసే పనిలో నిమగ్నమయ్యారు. పోలీస్ శిక్షణా కేంద్రం పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంచేయటంతో పాటు శిక్షణకవసరమగు నిర్వహణలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు. తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆదేశాల మేరకు ఖమ్మం పోలీస్ శిక్షణా కేంద్రంలో 250 మంది అభ్యర్థులకు శిక్షణ పొందడానికి కసరత్తు పూర్తిచేస్తున్నారు. ఈమేరకు శిక్షణా కేంద్రంలో కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, విద్యుత్ సరఫరా, బ్యారక్ భోజనశాల, తరగతి గదులు, మంచినీటి సదుపాయం, అవుట్‌డోర్, ఇన్‌డోర్ తరగతుల నిర్వహణ, విశ్రాంతి గదుల సదుపాయాలను సైతం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశీలన చేశారు.

# సమస్యల పరిష్కారంలో వార్త అక్షర సమరం

**- మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు క్రికెట్ మెగా టోర్నమెంట్**

**- సహృద్భావ వాతావరణంలో స్నేహపూరిత క్రీడలు**

**- వార్తా పత్రిక ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్**

**- ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, సింగరేణి జీఎం బసవయ్య**

**- హాజరైన డాక్టర్ బీఎస్ రావు, ప్రముఖులు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 – ప్రభాతవార్త:** మెరుగైన సమాజ నిర్మాణానికి నిత్యం అక్షర సమరం సాగిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్న వార్తా దిన పత్రిక సామాజిక బాధ్యతగా మానసిక ఉల్లాసాన్ని పంచేందుకు క్రికెట్ మెగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. వార్తా తెలుగు దినపత్రిక 28వ వార్షికోత్సవం సందర్భంగా వార్తా రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బి.శంకర్ సారథ్యంలో స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు మొత్తం 9 శాఖల నుంచి 9 టీములు మూడు రోజులు తలపడనున్నాయని, కలెక్టరేట్, జ్యుడీషియల్, ఎలక్ట్రికల్, పోలీస్, డాక్టర్, డీఎఫ్‌వో, డీఈవో, సింగరేణి, ప్రెస్ టీములు పాల్గొంటున్నాయని శంకర్ చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, జీఎం పర్సనల్ (వెల్ఫేర్, ఆర్‌సీ) బసవయ్యలు పాల్గొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ బ్యాటింగ్ చేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో వారు మాట్లాడుతూ... వారధిగా వార్తా పత్రిక నిలుస్తూ ప్రభుత్వ శాఖల మధ్య మరింత స్నేహపూర్వక, సహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. క్రీడలతో ఐకమత్యం పెరుగుతుందని, ఆటలు ఆత్మవిశ్వాసంతో పాటు ఏకాగ్రతను పెంపొందిస్తాయని, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని, ఐకమత్యానికి క్రీడలు అవసరం అని అన్నారు. అన్ని శాఖల మధ్య స్నేహపూర్వకర, సహృద్భావం పెంపొందించేందుకు వార్తా పత్రిక క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పత్రిక సమాజానికి, అధికారులకు మధ్య వారధి అని, దీంతో పాటు క్రీడా పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి అని అన్నారు. ఆటలతో సంపూర్ణ ఆరోగ్యం, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పని ఒత్తిడిలో శారీరక వ్యాయామం తగ్గి మానసిక ఒత్తిడి విపరీతంగా పెరిగి అనేక దీర్ఘకాలిక రుగ్మతలకు గురవుతున్నామన్నారు. ఆటలతో ఆయువు పెరుగుతుందని, ఆరోగ్యవంతమైన సమాజానికి ఆటలు అవసరమని అన్నారు. మొదటి మ్యాచ్ పోలీస్ వర్సెస్ సింగరేణి జట్లకు జరిగింది. మొదటి టాస్ గెలిచిన సింగరేణి ఫీల్డింగ్ ఎంచుకుంది. నిర్దేశిత 20 ఓవర్లలో పోలీస్ టీమ్ మొదట బ్యాటింగ్ చేసి 158 పరుగులు తీశారు. సీఐ రాజువర్మ 50, ట్రాఫిక్ ఎస్సై 46, సీఐ నాగరాజు 20,సింగరేణి టీమ్‌లో మధు, దుర్గ ప్రసాద్ గెలుపుదాకా తీసుకొచ్చారు. 150 పరుగులు తీశారు. పోలీస్ టీమ్ విజేతగా నిలిచింది. మధ్యాహ్నం ఫారెస్టు వర్సెస్ ఎడ్యుకేషన్ జట్టు తలపడ్డాయి. ఫారెస్టు టీమ్‌పై ఎడ్యుకేషన్ టీమ్ విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీఎస్ రావు, సీఐలు కరుణాకర్, మురళీ, నాగరాజు, రాజు వర్మ, ఎస్సైలు, యూనియన్ నాయకులు కల్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్‌కుమార్, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండలరావు, సీనియర్ రిపోర్టర్ రెడ్డి, రాజేందర్, డీవీ, ఈశ్వర్, సతీష్, వీరు, భాస్కర్, సతీష్, ప్రవీణ్, అశోక్, రేష్వంత్, పూర్ణ, విజయభాస్కర్, శేఖర్, సురేష్, రాజ్‌కుమార్, జాన్సన్, అఫ్జల్, రాందాస్, శాంసన్, రామకృష్ణ, బాబు, కోచ్ సన్నీ, శేఖర్, సయ్యద్ వలీ, దేవంత్ నారాయణ, జంపన్న తదితరులు పాల్గొన్నారు.







## ఫలసాయం టెండర్ల ప్రక్రియ సమాప్తం

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలంకు చెందిన హెచ్‌ఎన్‌టీసీ నర్సరీ, గరిమెళ్లపాడు, ప్రశాంత్ నగర్ జీపీ, చుంచుపల్లి మండలం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఉన్న నర్సరీలో ఫలసాయంకు చెందిన చెట్లను నాలుగు సంవత్సరాల కాలం నాటి సంరక్షణ, పోషణ, కాపలా ఫలసాయం పొందుటకు వేలంపాట ద్వారా ఎక్కువ పైకం కోడ్ చేసిన వారికి అప్పగించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్‌లోని గరిమెళ్ళపాడు హెచ్‌ఎంటీసీ నర్సరీలో మామిడి తోట 882, సపోటా 66, నిమ్మ 87, కొబ్బరి 149 చెట్లను అనగా 28.75 ఎకరాలలోని వాటి సంరక్షణకు పోషణ, కాపలా, ఫలసాయం, 15 ఫిబ్రవరి 24 నుండి 30 జూన్ 2027వ సంవత్సరం, అనగా నాలుగు సంవత్సరాలు నర్సరీలోని కాపు ఫలసాయం పొందుటకు పాల్వంచ మంటానికి చెందిన ఎస్.శ్రీనివాసరావు రూ.6లక్షల ఒక వెయ్యిలకు వేలంపాట ద్వారా సొంతం చేసుకున్నారని ఆయన అన్నారు. మొత్తం ఆరుగురు వేలంపాటలో పాల్గొనగా ఎక్కువ పైకం కోడ్ చేసిన శ్రీనివాసరావుకు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ వేలంపాట ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, టెండర్ ప్రక్రియలో పాల్గొన్న సభ్యుల మనోగతాన్ని, వారి టెండర్లలో కోడ్ చేసిన పైకం ఆధారంగా, అత్యధికంగా పైకం కోడ్ చేసిన వారికి ఈ నర్సరీ యొక్క ఫలసాయం పొందుటకు అప్పగించడం జరిగిందని అన్నారు. సదరు వేలంపాటు ద్వారా దక్కించుకున్న నర్సరీ యొక్క బాగోగులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఏ మాత్రం నర్సరీ పట్ల అజాగ్రత్త చూపెట్టిన సంబంధిత టెండర్‌దారుని సభ్యత్వం రద్దు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, జిల్లా ఉద్యానవనాధికారి మరియన్న, ఐటిడిఏ ఉద్యానవనాధికారి అశోక్‌కుమార్, చుంచుపల్లి ఎంపీడీవో మంగమ్మ, తహసిల్దార్ కృష్ణ, ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.